సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

సూర్య తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,

ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి

బుధవారం 30 ఏప్రిల్, 2025

సంపుటి : 04 / సంచిక : 87/ పేజీలు : 8 / వెల : రూ.5/-

ప్రపంచానికి 'బంగారు కొండ' ఆ దేశం.. మనమేమి తక్కువ కాదంటోయ్..!

అమరావతిలో ప్రధాని పర్యటనకు

90 శాతం ఏర్పాట్లు పూర్తి

మిగిలిన పనులను రేపటికి పూర్తిచేస్తాం

- ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు
- "రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది
- రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు
- అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు
- సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం..
- 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్
- 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం..
- 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు
- అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు : మంత్రి నారాయణ

అమరావతి: ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను రేపటికి పూర్తి చేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41

బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ..

ఉరుములతో ఏపీలో వర్షాలే వర్షాలు..

ఈ జిల్లాలకు కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో, రాయలసీమలో రాగల 3 రోజుల్లో వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణంతో పాటు గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదులో రానున్న 5 రోజుల్లో గణనీయమైన మార్పు లేదు. తర్వాత స్వల్పంగా పెరిగే అవకాశముంది.

ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని...

కుదిపేసింది..!!

కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతిమంచితనం వద్దు

- మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు నేతలు మౌనం
- అమాయకులను అత్యంత దారుణంగా చంపారు..
- పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయి
- షికారుకు వచ్చినట్లు వచ్చి పర్యాటకులను వేటాడారు
- ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత
- క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం
- సరిహద్దు భద్రత అత్యంత అవసరం..నిరాయుధులతో యుద్ధం చేయకూడదు
- ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారు
- కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉంది
- అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఇలాంటి ఘటన జరిగింది
- ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదు..ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి
- భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలి
- దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైంది : ఉపముఖ్యమంత్రి పవన్

మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాక్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదని, అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

2 లో

ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. షికారుకు వచ్చినట్లు వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరుపతిలో విషాదం..!!

ఐదవ అంతస్తు నుంచి కింద పడి ముగ్గురు కార్మికులు మృతి

- సిమెంటు ప్లాస్టరింగ్ పనుల కోసం కర్రలతో నిర్మాణం చేపట్టారు
- కర్రలు విడిపోవడంతో ఐదవ అంతస్తు నుంచి కార్మికులు కింద పడిపోయారు
- తీవ్రంగా గాయపడిన కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు
- సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు ఘటనా స్థలిని పరిశీలిస్తున్నారు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు
- మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు

ఐదవ అంతస్తు నుంచి కింద పడి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన తిరుపతిలో పెను విషాదాన్ని నింపింది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తిరుపతి : తిరుపతిలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఈరోజు (మంగళవారం) ఉదయం మంగళం తుడా క్వార్టర్స్‌లో భవనంపై నుంచి పడి ముగ్గురు కార్మికులు మృతి చెందారు. కరకంబాడి రోడ్డులోని స్ప్రింగ్ డెల్ ఎదురుగా ఈ ఘటన జరిగింది. సిమెంటు ప్లాస్టరింగ్ పనుల కోసం కర్రలతో నిర్మాణం చేపట్టారు. కర్రలు విడిపోవడంతో ఐదవ అంతస్తు నుంచి కార్మికులు కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడిన కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఘటనా స్థలిని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తుడా క్వార్టర్స్‌లో ఓ రిటైర్డ్ టీచర్ భవనాన్ని నిర్మిస్తున్నారు. జీ ప్లస్ నాలుగు అంతస్థులకు గాను

..2వ పేజీలో

అల్లూరి సీతారామరాజు జిల్లాలో

ఎదురు కాల్పులు

మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి

జిల్లా వ్యాప్తంగా గాలింపు చర్యలను ముమ్మరం చేశారు

కొయ్యూరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. యు.చీడిపాలెం పంచాయతీ పరిధి కాకుల మామిడి, కంటారం సమీపంలో రెండు చోట్ల మావోయిస్టు కదలికలను గమనించిన బలగాలు కాల్పులు జరగపగా.. మావోయిస్టులు ఎదురుదాడికి దిగారు. అయితే, ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. మరోవైపు ఎదురుకాల్పుల్లో తప్పించుకున్న మావోయిస్టుల కోసం పోలీసులు విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. మరిన్ని బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుంటున్నాయి. ఆంధ్ర-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్ట అడవుల్లో నిర్బంధం పెరగడంతో అక్కడి నుంచి మావోయిస్టులు తప్పించుకొని జిల్లాలోకి ప్రవేశించి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు ఉదయ్ ప్రయాణం...

స్ఫూర్తిదాయకం

ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదు....దానిని రుజువు చేసిన ఉదయ్‌కృష్ణారెడ్డి

కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుంది : సీఎం చంద్రబాబు

ప్రభుత్వ పాఠశాలలో చదివి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారిగా ఉదయ్ ఎదిగారు

ఆయన ప్రయాణంలో ధైర్యసాహసాలు, త్యాగం, అవిశ్రాంత సంకల్పం స్ఫూర్తిదాయకం : లోకేశ్

అమరావతి: ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు చేసిన ప్రయాణం అభినందనీయమని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఉదయ్ రుజువు చేశారని సీఎం పేర్కొన్నారు. కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారిగా ఉదయ్ ఎదిగారని లోకేశ్ కొనియాడారు. ఆయన ప్రయాణంలో ధైర్యసాహసాలు, త్యాగం, అవిశ్రాంత సంకల్పం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఉల్లపాలేనికి చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి.. ఇటీవల వెల్లడైన సివిల్స్ ఫలితాల్లో 350వ ర్యాంక్ సాధించారు.

సూర్య

ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసింది

ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. షికారుకు వచ్చినట్లు వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంగళగిరి : జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరవీరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు నేతలు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం

మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. షికారుకు వచ్చినట్లు వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఇలాంటి ఘటన జరిగిందన్నారు. ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు.

అమరావతిలో ప్రధాని పర్యటనకు

90 శాతం ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి) వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు" అని నారాయణ తెలిపారు.

పాక్‌కు అనుకూలంగా మాట్లాడితే...

అక్కడికే వెళ్లిపోండి: పవన్‌కల్యాణ్

మంగళగిరి: మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదని, అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్లిపోవాలని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మత ప్రాతిపదికన చంపడం సరికాదన్నారు. ఇటీవల జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మంగళగిరి సి.కె.కన్వెన్షన్‌లో హాలులో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని చెప్పారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు కుటుంబానికి పార్టీ తరఫున రూ.50లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని అన్నారు. "సత్యం మాట్లాడాలంటే చాలా ధైర్యం కావాలి. చనిపోయిన మధుసూదన్‌రావు ఎవరికి హాని చేశారు?. కుటుంబాన్ని తీసుకొని కశ్మీర్‌కు వెళ్తే చంపేశారు. కశ్మీర్ మనది కాబట్టే అక్కడికి వెళ్లామని మధు భార్య చెప్పారు. హిందువులకు ఉన్న దేశం ఇదొక్కటే. ఇక్కడ కూడా ఉండొద్దంటే ఎక్కడికి పోవాలి?. యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలి. మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.

తిరుపతిలో విషాదం!!

(మొదటిపేజీ తరువాయి) మరో అంతస్థును అదనంగా నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో ఐదవ అంతస్థులో సిమెంట్ ప్లాస్టరింగ్ చేసేందుకు కింద నుంచి పైకి కర్రల నిర్మాణం చేపట్టారు. అది పూర్తి అయిన తర్వాత పూర్తి భవనాన్ని ప్లాస్టరింగ్ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఐదవ అంతస్థు వద్ద ముగ్గురు కార్మికులు కలిసి కర్రలను కదుతున్నారు. ఈ సమయంలో కొయ్యలు ఊడిపోయి ముగ్గురు కార్మికులు కూడా ఐదు అంతస్థుల పై నుంచి కిందపడిపోయారు. ఈ ప్రమాదాన్ని చూసిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది అక్కడకు చేరుకుని కార్మికులను చూసి వారు చనిపోయినట్లుగా ధృవీకరించారు.

తెలంగాణ టెన్త్ విద్యార్థులకు అలర్ట్..

రేపే పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదల! ఎన్ని గంటలకంటే..

రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది విద్యార్థులు ఎప్పుడెప్పుడాని ఎందురు చూస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల విడుదలకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం (ఏప్రిల్ 30)వ తేదీన టెన్త్ ఫలితాలు విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది విద్యార్థులు ఎప్పుడెప్పుడాని ఎందురు చూస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల విడుదలకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం (ఏప్రిల్ 30)వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు టెన్త్ ఫలితాలు విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. బుధవారం రవీంద్ర భారతి ఆడిటోరియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా ఫలితాలు వెల్లడికానున్నట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ మంగళవారం (ఏప్రిల్ 30) అధికారికంగా ప్రకటించింది. ఫలితాలను టీవీ 9 తెలుగు వెబ్ సైట్తోపాటు అధికారిక వెబ్ సైట్ లోనూ చెక్ చేసుకోవచ్చు. మరోవైపు ఈసారి పదో తరగతి విద్యార్థులకు గ్రేడ్స్ ఇవ్వడానికి బదులు గతంలో మాదిరి విద్యార్థులకు మార్కులను మంజూరు చేయనున్నారు. మార్కులతో పాటు సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ కూడా ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు సైతం జారీ కానున్నాయి. అంటే పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, ఆ పక్కనే గ్రేడ్లు ఇవ్వనున్నారు. ఈసారి జీపీఏ విధానం పూర్తిగా తొలగించిన సర్కార్ ఈ మేరకు కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా పరీక్షల్లో వచ్చి మార్కులు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, సబ్జెక్టు వారీ గ్రేడ్లు పొందుపరుస్తారు. అలాగే మార్కుల మెమోలపై పాస్ లేదా ఫెయిల్ అని కూడా ముద్రించనున్నారు. పలు ఎంట్రన్స్ టెస్ట్‌ల వెయిటేజికి ఇబ్బందిగా మారకుండా మళ్లీ మార్కుల పద్ధతిని తీసుకువచ్చినట్లు విద్యాశాఖ వెల్లడించింది. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏడాది రాత పరీక్షలు 80 మార్కులకు, ఇంటర్నల్ మార్కులు 20 మార్కులను నిర్వహించారు. ఈ మేరకు మార్కుల మెమోలను జారీ చేస్తారు. అలాగే వచ్చే ఏడాది నుంచి టెన్త్‌లో ఇంటర్నల్ మార్కులను కూడా తొలగించి, మొత్తం 6 సబ్జెక్టులకు 100 మార్కుల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు

పాలు తేనె కలిపి తీసుకుంటే ఏమవుతుంది..

పాలు, తేనె కలపడం సాధారణంగా చాలా మందికి సురక్షితమైనదిగా చెప్తారు. ఇది అనేక సంస్కృతులలో సాంప్రదాయ ఔషధంగా విలువైనది. తేనె సహజమైన తీపిని యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది, అయితే పాలు కాల్షియం, ప్రోటీన్ విటమిన్లను సరఫరా చేస్తాయి. ఈ కలయిక శరీరాన్ని శాంతపరిచే లక్షణాలను కలిగి ఉంటుంది మరియు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని భావిస్తారు.

ఆయుర్వేదం ఏం చెప్తోంది.. ఆయుర్వేదం ప్రకారం, పాలు (శీతల స్వభావం) తేనె (వెచ్చని స్వభావం) కలపడం మితంగా ఉండాలని సూచిస్తుంది. ఎక్కువ మోతాదులో లేదా సరిగ్గా తయారు చేయని విధంగా తీసుకుంటే, కొందరిలో జీర్ణక్రియను అస్తవ్యస్తం చేయవచ్చు. ఉదాహరణకు, తేనెను 40℃ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతకు వేడి చేయడం వల్ల దాని ఉపయోగకరమైన ఎంజైమ్‌లు నాశనమవుతాయని విషపూరిత పదార్థాలు ఏర్పడవచ్చని ఆయుర్వేదం సూచిస్తుంది.

సైంటిఫిక్ రీజన్స్.. ఆధునిక శాస్త్రం ప్రకారం, మితంగా తీసుకున్నప్పుడు పాలు తేనె కలయిక వల్ల ఎటువంటి హాని ఉండదని తేలింది. ఈ మిశ్రమం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, నిద్రను ప్రోత్సహిస్తుంది (పాలలోని ట్రిప్టోఫాన్ తేనె శాంతపరిచే లక్షణాల వల్ల), తేనె యొక్క యాంటీమైక్రోబియల్ లక్షణాల వల్ల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

ఆరోగ్య ప్రయోజనాలు... పాలు కాల్షియం, విటమిన్ %ణ%, ప్రోటీన్‌ను అందిస్తాయి, అయితే తేనె యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఖనిజాలను సరఫరా చేస్తుంది, ఈ కలయికను పోషకాహారంతో నిండినదిగా చేస్తుంది. ఈ మిశ్రమం గొంతు నొప్పి దగ్గును తగ్గించడానికి, నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి, చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడానికి (ముఖ మాస్క్‌లలో ఉపయోగించినప్పుడు) సహాయపడుతుంది.

జాగ్రత్తలు అవసరమే.. పాలు (లాక్టోస్ అసహనం) లేదా తేనెకు అలెర్జీ ఉన్నవారు ఇలా కలిపి తీసుకోవడాన్ని నివారించాలి, ఎందుకంటే ఇది కడుపు ఉబ్బరం, విరేచనాలు లేదా దద్దుర్లకు దారితీయవచ్చు. అధిక మోతాదులో తీసుకోవడం వల్ల బరువు పెరగవచ్చు, ఎందుకంటే ఈ రెండు పదార్థాలు కేలరీలు ఎక్కువగా కలిగి ఉంటాయి.

బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ..

ఉరుములతో ఏపీలో వర్షాలే వర్షాలు..

ఈ జిల్లాలకు కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో, రాయలసీమలో రాగల 3 రోజుల్లో వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణంతో పాటు గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదులో రానున్న 5 రోజుల్లో గణనీయమైన మార్పు లేదు. తర్వాత స్వల్పంగా పెరిగే అవకాశముంది.

AP Rains: బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ.. ఉరుములతో ఏపీలో వర్షాలే వర్షాలు.. ఈ జిల్లాలకు వాయువ్య మధ్యప్రదేశ్, దాని పరిసర ప్రాంతాల నుండి దక్షిణ తమిళనాడు వరకు విదర్భ, మరాఠ్వాడ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా ఉపరితల ఆవర్తనం నుండి ఉత్తర-దక్షిణ ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతోంది. పశ్చిమ గాలుల ద్రోణి 15ళీ ఉత్తర అక్షాంశం 84ళీ తూర్పు రేఖాంశం మధ్య వెంబడిస్తూ ఇప్పుడు సగటు సముద్ర మట్టానికి 5.8 %ఽ% 9.6 కి.మీ మధ్య ఎత్తులో విస్తరించి కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ, నైరుతి గాలులు వీస్తున్నాయి.

వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు : ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం:- ఈరోజు, రేపు, ఎల్లుండి:- తేలికపాటి నుండి ఒక

మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :- ఈరోజు:- వాతావరణం పొడిగా ఉండే అవకాశముంది . **రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి .మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

రాయలసీమ:- ఈరోజు:- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

రేపు, ఎల్లుండి:- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

ముఖ్యమంత్రి ఆత్మకూరు...

పర్యటన ఖరారు

నెల్లూరు ఏప్రిల్ 29సూర్య న్యూస్ మే 1 వ తేదిన జిల్లాలోని ఆత్మకూరు లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన అధికారికంగా ఖరారు అయ్యింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం11:30 కు ఆత్మకూరు లోని బాలికల గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరు కుంటారు. అక్కడ ముఖ్యమంత్రికి ప్రజా ప్రతి నిధులు, అధికారులు స్వాగతం పలుకుతారు. అనంతరం 11:50 కు నెల్లూరుపాలెం కు చేరుకుని ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 12:10 నుండి 12:30 వరకు నెల్లూరుపాలెం గ్రామం లోని బిల్డింగ్ వర్కర్స్ తో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం 12:35 కు నారంపేట ఏ పి ఐ ఐ సి కు చేరుకుని యం ఎస్ యం ఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 1:30 నుండి 3:00 వరకు ప్రజావేదిక లో స్థానికులతో ముఖాముఖి లో పాల్గొంటారు. అనంతరం 3:05 కు టిడ్కోగ్రౌండ్ కు చేరుకుని 4:35 వరకు పార్టీ క్యాడర్ తో మాట్లాడిన అనంతరం 4:40 కు హెలిప్యాడ్ కు చేరుకుని 5:45 కు ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారు.

మహిళపై దాడి : ఇరువురిపై కేసు నమోదు

యడ్లపాడు ఏప్రిల్ 29సూర్య న్యూస్ : మండల పరిధిలో ని ఉప్పరపాలెం గ్రామానికి చెందిన దేరంగుల మల్లేశ్వరి అనే మహిళ ఈనెల 23వ తేదీన తన ఇంటి బయట డ్రమ్ములో నీటిని నిల్వ చేసుకుంది. అయితే ఆమె బంధువులైన పల్లపు కోటేశ్వరరావు, సుజాత దంపతులు ఆమె అనుమతి లేకుండా అందులోనినీటినివినియోగించుకున్నారు. ఇదేమని ప్రశ్నించిన మల్లేశ్వరిని అసభ్య పదజాలంతో దూషించి, దాడి చేసి గాయపరిచారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు మల్లేశ్వరి నుండి ఫిర్యాదు తీసుకున్న ఎస్ఐ టి శివరామకృష్ణ మంగళవారం దాడి చేసిన దంపతులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కామ్రేడ్ సుదర్శన వర్మ జీవితం నేటి పోరాటాలకు

ఆదర్శం కావాలి :సిపిఎం

ఆత్మకూరు ఏప్రిల్ 29సూర్య న్యూస్ : కామ్రేడ్ సుదర్శన వర్మ జీవితం నేటి పోరాటా లకు ఆదర్శం కావాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్. స్వాములు లు అన్నారు. కామ్రేడ్ సుదర్శన్ వర్మ 57వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుదర్శన వర్మ భవన్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ సుదర్శన వర్మ భూస్వామ్య హంతకుల చేతిలో హత్య గావించబడ్డారని వెలుగోడు ప్రాంతంలో దున్నేవాడికే భూమి కావాలని భూస్వాములను ఎదిరించి పేదలకు భూములు పంచిన చరిత్ర వీరికుందని వారన్నారు. వెలుగోడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా జిల్లా పంచాయతీ కమిటీ మెంబర్ గా సుదర్శన వర్మ పేదలకు రైతులకు కష్టజీవులకు సేవలు చేశారని తను నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడి జీవితాంతం పనిచేశారు. ప్రజల యొక్క మద్దతు సంపూర్ణంగా ఉండడంతో భూస్వామ్య గుండాలు వారి పెత్తనం జరగదని భావించి 1968లో సుదర్శన వర్మను అతి దారుణంగా చంపారు . కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు అండగా ఉన్నంతకాలం పేదల ఈ దేశంలో ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ ఉంటుందని వ్యక్తులను చంపినంత మాత్రాన కమ్యూనిస్టు పార్టీ అంతం కాదని వారు అన్నారు. నేడు దేశంలో కులాలు మతాలు ప్రాంతీయ తత్వాలతో బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందని సంపన్నులకు రాయితీలుస్తూ పేదలు బడుగు బలహీన వర్గాలకు పన్నులు వేస్తూ పేదలను మరింత పేదలుగా చేస్తుంది.ఈ దేశం విభిన్నకులాలు, మతాలు సాంప్రదాయాలు కలగలిపిన దేశం భారతదేశం అటువంటి భారతదేశంలో కలుషిత రాజకీయాలు చేస్తూ వ్యక్తుల మధ్య వైశాల్యాలు సృష్టిస్తూ హిందువులు ముస్లింలు క్రైస్తవులు దళితుల మధ్య విభేదాలు సృష్టించి అధికారంలో కొనసాగాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది. బిజెపి ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు కష్టజీవుల నష్టం చేసే విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు. దేశంలో బిజెపి అంతమైతేనే తప్ప భారత రాజ్యాంగానికి రక్షణ లేదని వారు అన్నారు. కామ్రేడ్ సుదర్శన వర్మ స్ఫూర్తితో మరింత పోరాటాలను ఉధృతం చేయాలని వారి ఆశయాలను కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, వీరన్న, షైక్ ఇస్మాయిల్, మండల నాయకులు చందావారి వెంకటేశ్వర్లు,మహమ్మద్, గణపతి,బొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం

రూ.1.95కోట్లు

శ్రీకాళహస్తి ఏప్రిల్ 29సూర్య న్యూస్ : శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,95,63,129లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి

పర్యవేక్షణలో మంగళవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు... పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 47.100గ్రాముల బంగారం, 702.100కిలోల వెండి, 158నోట్లు విదేశీ కరెన్సీ వచ్చింది. గత నెల 27వ తేదీ నుంచి 33 రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతోనే...

ఆరోగ్యం ఆర్థికాభివృద్ధి

పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు

జగ్గంపేట ఏప్రిల్ 29 సూర్య న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (ZBNF) ప్రకృతి వ్యవసాయం సాగు విధానాన్ని అందరూ ఆచరించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సులో పాల్గొని రైతన్నలను చైతన్యపరిచారు. పంటలకు రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వినియోగించడం వల్ల నేలతల్లిని నిర్జీవం చేస్తున్నామని, భూమిలో ఉండి పంటకు ఉపయోగపడే వానపాములు,అనేక రకాల మిత్ర జీవులు చనిపోవడం వల్ల నేల సహజ జీవం కోల్పోతుందని, రసాయనిక ఎరువులు పురుగు మందులతో పండించే పంటల వలన అందరికీ అనేక రకాల రోగాలు రావడం వ్యాధి నయం కోసం హాస్పటల్లో చేరి అప్పులు పాలవడం ప్రతి కుటుంబాల్లోనూ జరుగుతుందని భూమిని బలోపేతం చేయడానికి పంట దిగుబడి పెంచడానికి రసాయనిక ఎరువులు తగ్గించి, ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇచ్చే పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు చల్లడం ద్వారా 40నుండి50 రోజుల్లోనే భూమికి మంచి బలం ఆరోగ్యం చేకూర్చే సహజసిద్ధమైన ప్రకృతి ఎరువు తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవడం జరుగుతుందని, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం పంటలకు వాడటం తద్వారా ఆరోగ్యకరమైన పంట పండించడానికి అవకాశం ఉంటుందని పాటంశెట్టి సూర్యచంద్ర రైతన్నలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సూర్యచంద్ర అభినందించారు.

దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే జూలకంటి

ప్రభుత్వ పాఠశాలలకు పునర్వైభవం తెచ్చేందుకు చేయూత

పదో తరగతిలో టాప్స్ గా నిలిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు...లంచ్ విత్ కలెక్టర్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వరాల జల్లులు

మాచర్ల ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : నరసరావుపేట ప్రకాశ్ నగర్ లోని భవన చంద్ర టౌన్ హాల్ నందు మంగళవారం పల్నాడు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నందు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీ, విద్యార్థులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో లంచ్ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ విద్యాలయాలకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు ప్రముఖ పాత్ర పోషించారు. నియోజకవర్గం పరిధిలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ కలిపి రూ.10 లక్షలు నగదు పురస్కారాలను ప్రకటించి, ఆదర్శంగా నిలిచారు. అలానే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 85% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ఉపాధ్యా యులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల నజరానా ప్రకటించారు. మాచర్ల నియోజకవర్గ ప్రభుత్వ విద్యా కీర్తి పతాకాన్ని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టి , 600 మార్కులకు 598, 596 మార్కులు సాధించిన విద్యార్థినీలు పావని, సమీరాలకు ఒక్కొక్కరి రూ. లక్ష రూపాయలు నగదు చెక్కులను వేదికపై ఎమ్మెల్యే జూలకంటి అందజేశారు. అలానే 600 కి 593 మార్కులు సాధించిన అమూల్య తో కలిపి 580 కి పైగా మార్కులు సాధించిన 13 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 50వేల నగదును నజరానా ప్రకటించారు. అంతేకాక, నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 85% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల నజరానా ప్రకటించారు ఎమ్మెల్యే జూలకంటి.

పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలి: ఎమ్మెల్యే జూలకంటి... ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావ రణం ఉన్ననాడే విద్యార్థులకు ఒక ప్రశాంతమైన వాతావ రణంలో విద్య అందుతోందని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. పరిశరాలు పరిశుభ్రత, విద్యార్థుల్లో క్రమశిక్షణ ఉన్ననాడే ప్రభుత్వ విద్యలో అద్భుతాలు సాధించవచ్చునని వివరించారు. పాఠశాలలో విద్యార్థుల శాతం పెంచేందుకు ఉపాధ్యాయుల కీలక పాత్ర పోషించాలన్నారు. పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దినప్పుడే తల్లిదండ్రులు ప్రభుత్వ విద్య వైపు మొగ్గుచూపుతారని స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకొస్తున్న సంస్కరణలు దేశానికే ఆదర్శమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్సీ అలపాటి రాజా, ప్రభుత్వ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు అరవింద్ బాబు, డీఈవో ఎల్. చంద్రకళా, సర్వశిక్షా అభియాన్ ఏపీసీ వరద సుబ్బారావు, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని

త్వరగా పూర్తి చేయాలి

నాగార్జున సాగర్ ఎడమ కాలువల ఆధునీకరణకు 16వ ఆర్థిక సంఘం నుంచి నిధులు మంజూరు చేయాలి

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం

విజయవాడ ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ సర్వసభ్య సమావేశం ఈరోజు ఉదయం నూజివీడులోని ఎడమ కాలువ డివిజన్ కార్యాలయంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఇదే విషయమై ఈరోజు సాయంత్రం విజయవాడ లోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ సర్కిల్ కార్యాలయం నుండి కాంపిటెంట్ అధారిటీ, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఆర్. మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ కమిటీ గత తీర్మానం ప్రకారం కృష్ణానది యాజమాన్యం బోర్డు ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎడమ కాలువ పరిధిలో 2వ, 3వ జోన్ లో కాలువల నిర్వాహణకు ఎస్టిమేట్లు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని చెప్పారు.ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్, సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఎడమ కాలువ 3 వ జోన్ లోని 2.36 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ ద్వారా గోదావరి జలాలను తీసుకువచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎడమ కాలువకు 32 టీఎంసీలు అధికార వాట ఉన్నప్పటికీ ఈ సీజన్లో 20 టీఎంసీలు మాత్రమే సాగునీరు తెలంగాణ నుంచి మనకు అందాయని 3వ జోన్ పరిధిలోని బాపులపాడు మేజర్, వేంపాడు మేజర్, మాచవరం మేజర్, జక్కంపూడి మేజర్, జమలాపురం మేజర్, మూలపాడు మేజర్, ఇబ్రహింపట్నం మేజర్ లకు కనీసం సాగునీరు అందలేదని వీటి నీటి నిర్వహణ సామర్థ్యం పెంచడానికి ఆధునీకరించడానికి 16 వ ఆర్థిక సంఘం నుంచి ఎడమ కాలువల ఆధునికరణకు ప్రతిపాదించిన 199 కోట్ల నిధులను మంజూరు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ ఎడమ కాలువ త్రాగునీటి కోసం ప్రతిపాదించిన 3.75 టీఎంసీల నీటిని విడుదల చేయించాలని 2 వ జోన్ నాగార్జునసాగర్ ఎడమ కాలువ స్థిరీకరణకు ఉపయోగపడే వేదాద్రి, కంచల ఎత్తిపోతల పథకాన్ని త్వరగా ప్రారంభించాలని జగ్గయ్యపేట నందిగామ నియోజకవర్గంలో జోన్ 2 పరిధిలో ఎత్తిపోతల పథకాల ద్వారా చివరి ఆయకట్టు స్థిరీకరణకు పాములురు, వైకుంటపురం బ్యారేజ్ ను త్వరగా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో పలువురు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు మాట్లాడుతూ ప్రాజెక్ట్ కమిటీ పరిధిలోని డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాల్లో అనధికార ఆక్రమణలను తొలగించాలని ప్రతి బ్రాంచ్ కాలువ, మేజర్లలో ఎగువ భాగంలో అండర్ టన్నెల్ రంధ్రాల ద్వారా సాగునీటి ప్రవాహని అరికట్టి చివర ప్రాంతాన్ని రక్షించాలని 117 వ కి.మీ. రామచంద్రపురం రెగ్యులేటర్ దగ్గర గేట్లను, 5.961 ముద్దుల పర్వ రెగ్యులేటర్ దగ్గర నూజివీడు మరియు మైలవరం బ్రాంచ్ కాలువ గేట్లను పూర్తిస్థాయిలో మరమత్తులు చేయించాలని డిస్ట్రిబ్యూటరీ కమిటీ కార్యాలయాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలనీలలో భవనాలు కేటాయించాలని అండర్ టన్నెల్ మరమ్మతులు చేయించాలని ఈ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రాజెక్ట్ కమిటీ తీర్మానంలో చేసిన తీర్మానాల అమలు నివేదికను ఈ సమావేశంలో చర్చించి ఆమోదించారు.ఈ సమావేశంలో ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాలకు చెందిన 15 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు నూజివీడు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.సంతోష్, జగ్గయ్యపేట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.కిషోర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కే. సీతారామ్మ, వి.ఎస్.ఆర్ ప్రభు, కే. రామదాసు, శశి కుమారి, రాంబాబు విజయలక్ష్మి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డిటి ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యువల్‌ను

పునరుద్ధించాలి

సంస్థను పరిరక్షించుకుందాం : జయన్న

గుంతకల్లు ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : ఆర్డిటి ని స్వర్గీయ ఫాదర్ విన్సెంట్ పెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లా లో 1969 వ సంవత్సరం లో స్థాపించిన సేవా సంస్థ.ఈ 56 సంవత్సర కాలంలో 63 మండలాల్లో వందలాది గ్రామాలు మారుమూల గ్రామాల్లో మరియు పట్టణాల్లో ఏ ప్రతిఫలం ఆశించకుండా సేవా కార్యక్ర మాలు చేస్తున్న సంస్థ అని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న(సమాజ సేవకుడు) తెలిపారు.గ్రామాల్లో ఉన్న పేద రైతులకు,హరిజన,గిరిజన, వెనుకబడిన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు కోసం అనేక పథకాలను అమలు చేసింది.పేద పిల్లలు కు క్రీడల్లో శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది.వికలాంగులకు ప్రత్యేకమైన పాఠశాలలు ఏర్పాటు చేసి వారిని ప్రయోజకులు గా తీర్చిదిద్దారు.విద్యార్థులకు బట్టలు, పుస్తకాలు,బ్యాగులను , పెన్సిల్, పెన్నులు ఇలా విద్యార్థులకు అవసరమైన వాటిని అన్నింటిని సమకూర్చి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కారణం అయింది. పేదవారికి నాణ్యమైన వైద్యం అందించడానికి కళ్యాణదుర్గం, కణేకల్, బత్తలపల్లి లో హాస్పిటల్స్ నిర్మించి అతి తక్కువ ఖర్చుతో కార్పోరేట్ వైద్యం అందిస్తున్నారు.పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు నిరంతరం పరితపిస్తూ ఉన్నారు.పేదలకు అండగా నిలవడం కోసం వైద్య, విద్య కోసం అనేక పాఠశాలలు కళాశాలలు, వైద్య శాలలు, గ్రంథాలయాలు, వసతి గృహాలు కొరకు భవనాలను నిర్మించారు.పేద ప్రజలకు సేవ అందించడం లో ప్రభుత్వం తో సమానంగా సేవా కార్యక్రమాలు ను అందించింది.జిల్లాలో అటవి సంపద మరియు నీటి సంరక్షణ లో అనేక సంస్కరణలు చేపట్టారు.జిల్లాలో విపత్తులు సంభవించినప్పుడు ప్రజలను కాపాడి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేశారు.వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పుల కు శ్రీకారం చుట్టింది.ఆర్డిటి చేసిన కృషి ప్రతీ ఒక్కరిలో సేవా భావాన్ని పెంపొందించే విధంగా ఉపయోగ పడుతున్నదని జయన్న తెలిపారు.కులాల మతాలకు అతీతంగా అందరికీ సేవలు అందిస్తున్నారు.ఉమ్మడి జిల్లాలో కొన్ని వేల మందికి ఉద్యోగాలు కల్పించారు.జిల్లాలో ఫాదర్ పెర్రర్ కి గుడి కట్టించి పూజలు చేస్తున్నారు.అనేక గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫాదర్ పెర్రర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు.ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్న ఆర్డిటి సంస్థ కు ఎఫ్.సీ.ఆర్.ఏ ను వెంటనే పునరుద్ధరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దలు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి వెంటనే ఆర్డిటి సంస్థ ను సేవా కార్యక్రమాలు చేసేవిధంగా ప్రభుత్వం సహకరించాలని మనవి చేస్తున్నాని ఒక ప్రకటనలో తెలిపారు.



పారిశుధ్య నిర్వహణలో...

ఎటువంటి లోపం ఉండరాదు

: నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా రామవరప్పాడు రింగ్, బెంజ్ సర్కిల్, నోవోటల్, కృష్ణలంక హైవే, విద్యాధరపురం ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ఎప్పటికప్పుడు వ్యర్థాలను తీసివేయాలని నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమానికి పారిశుధ్య నిర్వహణకు ఇతర మున్సిపాలిటీ నుండి కార్మికులకు వసతి లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ సృజనని ఆదేశించారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ కమిషనర్ హెలెన్, సానిటరీ సూపర్వైజర్ శివరాం, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంకును...

ఏర్పాటు చేయండి

: ఎస్ఎఫ్ఐ అండ్ సిఐటియు నాయకులు

ధర్మవరం ఏప్రిల్ 29సూర్య న్యూస్ పట్టణం లో ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ సిఐటియు నాయకులు ఆర్డీవో మహేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిఐటియు నాయకులు మాట్లాడుతూ పట్టణంలో అనేకమంది పేద బడుగు బలహీన వర్గాలు చేనేత కార్మికులు, రైతులు ప్రజలు నిత్యం రక్తం కోసం ఎన్నో అవస్థలు పడుతున్నారని, అనారోగ్య దీర్ఘకాలిక జబ్బులకు రక్తం ఎంతో అవసరం ఉందని వారు తెలిపారు. కావున ప్రభుత్వ ఆధ్వర్యంలో రక్తనిధిని ఏర్పాటు చేయాలని తెలిపారు. భవిష్యత్తులో ధర్మవరంలో ఈ ఏర్పాటు కోసం అన్ని రాజకీయ పార్టీలు విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు, కుల సంఘాలు ఐక్యమై బ్లడ్ బ్యాంక్ సాపనీకై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవి రమణ, ఆదినారాయణ, నామాల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించిన సర్పంచ్ సుధాకర్

హొళగుంద ఏప్రిల్ 29 సూర్య న్యూస్: మండలంలోని ఎండిహళ్లి గ్రామంలో సర్పంచ్ సుధాకర్ ఉపాధి హామీ పనులపై కూలీలకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లేకుండా ఉన్న రైతు వ్యవసాయ కూలీలకు పనులను కల్పిస్తూ వారికి అండగా నిలుస్తుందని అన్నారు. అలాగే ఈ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధిని పొందిన కూలీలు తప్పకుండా జాబ్ కార్డులను కలిగి ఉండాలని అన్నారు అలాగే ప్రతి ఒక్కరూ ఉచిత ఇన్సూరెన్స్ పథకంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే వారు తప్పకుండా ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరమేష్ మేటీలు ఖాదర్బాషా తిప్పన్న టిడిపి నాయకులు గోవింద్ రెడ్డి మంజు తదితరులు పాల్గొన్నారు.

పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తున్నాం

ప్రాణాలు కోల్పోయిన అమరులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం...ఆర్టీఓ వెంకటేశ్వరరావు, జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు

విజయవాడ ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అమాయ కులైన 26 మంది పర్యాటకులపై కాల్పులు జరిపి ప్రాణాలు తీయడం అమానుషమని ఆర్టీఓ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక డీటీసీ కార్యాలయంలో మంగళవారంనాడు భోజన విరామ సమయంలో ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రవాణాశాఖ అధికారులు ఉద్యోగులు జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరుల ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులర్పించారు. ఉగ్రవాదం నశించాలని కోరుతూ ప్లే కార్డులను పట్టుకొని ప్రదర్శన చేశారు. అనంతరం ఆర్టీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ ప్రజల హృదయాలు ఒక్కసారిగా పహల్గామ్ ఉగ్రదాడితో దిగ్భ్రాంధానికి గురయ్యాయన్నారు. కుటింబికుల కళ్ళముందే కాల్పులు జరిపి ప్రాణాలు తీశారన్నారు. వాళ్ళ కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న మానసిక క్షోభ మాటల్లో చెప్పలేమన్నారు. ఇవన్నీ చూస్తుంటే గుండె తరుక్కుపోతుం దన్నారు. ఇంతటి దారుణానికి పాల్పడిన ముస్కరులపై కఠినంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ఎవరైనా అనుమానితులు తిరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు తెలియజెయ్యాలని ఆయన కోరారు.

ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు మాట్లాడుతూ భారత ప్రజల ఐక్యతను దెబ్బతీసేందుకు మతం ఆధారంగా బాధితులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆయన అన్నారు. కుటుంబ సభ్యుల ముందే బట్టలు ఉడతీసి మరి కాల్చి చంపారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఈ ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకిత్తించిందన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన ఆయా దేశాలపై కఠినంగా వ్యవహరించే విధంగా, తీవ్రవాదంపై ఉక్కుపాదం మోపుతూ భారత ప్రభుత్వం తీసుకొని నిర్ణయాలకు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలన్నారు. ఉగ్రవాదాన్ని ప్రేరేపించేటువంటి ఏ దేశాన్ని కూడా క్షమించరాదని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు జరగకుండా ఆయా దేశాలను బహిష్కరించే విధంగా ప్రపంచ దేశాలు ఏకమై అంతర్జాతీయ బృందం దృష్టికి తీసుకుని వెళ్లి కఠినంగా వ్యవహరించాలన్నారు. భారతీయ హిందూ ముస్లిం సోదరులు ఎప్పటికి అన్నదమ్ములవలే కలిసే ఉంటారన్నారు, దేశంలో మత ఘర్షణలు పెట్టే విధంగా ముస్కరులు మతం పేరును అడిగిమరి కాల్చి చంపారన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఉగ్రదాడిలో గాయపడిన వారుత్వరగా కోలుకోవాలని కోరుకుంటు న్నామన్నారు. దేశ రక్షణ ధ్యేయంగా రేయింబవళ్లు సరిహద్దుల్లో పహారా కాస్తూ ముష్కరులకు సవాళ్లుకు ప్రతి సవాళ్లుగా ఎదుర్కొంటున్న వీర జవాన్లను దేశంలో ఉన్న ప్రతిపౌరుడు అభినందించాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో ఏపీ రవాణాశాఖ కానిస్టేబుల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భద్రాచలం (రాజా) ఏవోలు సత్యనారాయణ, చం ద్రకళ, జోనల్ సంఘం పూర్వపు సహదక్షురాలు జి ఉషాసో దరి, కోశాధికారి రామచంద్రరాజు ఉద్యోగులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 30 ఏప్రిల్, 2025

ఉభయ దేవాలయాల హుండీ....

ఆదాయము 3.61 కోట్లు

శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 29 సూర్య న్యూస్ శ్రీశైల క్షేత్రంలో శ్రీ స్వామి అమ్మవార్ల జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి 3,61,42, 016/ నగదు రాబడిగా లభించింది. ఈ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో (1-4-2025 నుండి 28-4-2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలలో 105 గ్రాముల 400 మిల్లి గ్రాములు బంగారు, 4 కేజీల 800 గ్రాములు వెండి లభించాయి. అదే విధంగా 644- యుఎస్ఎ డాలర్లు, 50- సౌదీ అరేబియా రియాల్స్, 1- కువైట్ దినార్, 115- యూఏఈ దిర్హామ్స్, 670-యూకే పౌండ్స్, 54- సింగపూర్ డాలర్లు, 25- కెనడా డాలర్లు, 40- సౌత్ ఆఫ్రికా రాండ్స్,5 -ఘనా సిడిఎస్, 2000 సెంట్రల్ ఆఫ్రికా ఫాంక్స్, 100 -ఓమన్ బైసా మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్ట భద్రత ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాలు నిఘాతో ఈ హుండీ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్య నిర్వహణ అధికారిణి ఆర్. రమణమ్మ పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు

పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యం..

యువర్స్ ఫౌండేషన్ సంస్థ

ధర్మవరం ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, ఉపాధ్యక్షులు సుంకు సుకుమార్, కార్యదర్శి జయరాం కోశాధికారి వంకదారి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు స్వాతి క్లినిక్ నందు మే నెల నాలుగవ తేదీ నిర్వహించబడే ఉచిత కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కంటి వైద్య శిబిరం యువర్ ఫౌండేషన్, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు(బెంగళూరు బెస్ట్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి) జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం మే 4వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు కందికేరి బసమ్మ, కీర్తిశేషులు కందికేరి సోమశేఖర్ జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించడం జరుగుతున్నదని తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి ధర్మవరం పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలకు వేల మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి కంటి చూపును ప్రసాదించడం జరిగిందని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్లు, ఉచిత వసతులు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంటి శుక్లములు ఉన్న వారిని పరీక్షించి ఉచితంగా ఆపరేషన్కు కూడా చేయబడునని తెలిపారు. ఈ శిబిరమునకు వచ్చువారు ఆధార్ కార్డు జిరాక్స్, ఓటర్ ఐడి జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబర్తో రావాల్సి ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటిచూపును ప్రసాదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాధాకృష్ణ చార్టెడ్ ప్రెసిడెంట్ కోలా ప్రభాకర్, డాక్టర్ బి.వి సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కోటేశ్వరరావు, చాంద్ బాషా, కౌన్సిలర్ కేత లోకేష్, జయంతి వినోద్ కుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

కొవ్వొత్తుల ర్యాలీ

రాయదుర్గం ఏప్రిల్ 29 సూర్య న్యూస్ కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం

6 గంటల నుండి 7 గంటల వరకు పట్టణంలోని పెట్రోల్ బంక్ వద్ద నుండి వినాయక సర్కిల్ దాకా కొవ్వొత్తులు చేతబట్టి పెహల్గావులో ఉగ్రవాదుల దుశ్చర్యకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు "ఉగ్రవాదం నశించాలి, మానవత్వం వెల్లివిరియాలి, ఉగ్రవాద ఉన్మాదులు నశించాలి" అంటూ నినాదాలు చేశారు. అనంతరం వినాయక సర్కిల్ వద్ద ఉగ్రవాదుల దాడిలో మరణించిన టూరిస్టుల మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్. సి. సి ఏ. ఎన్. ఓ కిరణ్ జక్కుల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి. నారాయణ, సి. దొడ్డ నాగప్ప మరియు అధ్యాపకులు వినోద్ కుమార్,మల్లికార్జున, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రచ్చుమర్రి అభివృద్ధి పనుల అక్రమాల పై విచారణ

రికార్డులు సక్రమంగా నిర్వర్తించని పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి...తప్పుల తడకగా సమాచారమిచ్చిన హక్కు పంచాయతీ కార్యదర్శి

పంచాయతీ కార్యదర్శి మహేష్ పై డిఎల్పీఓ నూర్జహాన్ ఆగ్రహం ...విచారణ నివేదికను జిల్లా అధికారులకు నివేదిస్తాము

మంత్రాలయం ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన జె. విజయ కుమార్ అనే వ్యక్తి గ్రామ పంచాయితీ లో నిధులు తప్పుదారి పట్టించి ఆర్థిక నేరాలకు పాల్పడినారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు విన్నవించారు. ఇందులో భాగంగా మంగళవారం డిఎల్పీఓ నూర్జహాన్ స్థానిక గ్రామ సచివాలయంలో అభివృద్ధి పనుల అక్రమాలు, పంచాయతీ కార్యదర్శి మహేష్ పై విచారణ చేపట్టారు. సమాచార హక్కు చట్టం క్రింద రచ్చుమర్రి గ్రామ పంచాయితీ యొక్క నిధుల వినియోగం సంబంధించిన వివరములను కోరడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ సమాచారము ఆలస్యముగా ఇవ్వడం జరిగిందని అయితే తప్పుడు సమాచా రము ఇచ్చారని 2019వ సంవత్సరము నుండి పంచాయితీ అధికారులు తీవ్ర స్థాయిలో నిధులను తప్పుదారి పట్టించి ఆర్థిక నేరాలకు పాల్పడియున్నారని ఆరోపించారు. జరిగిన ప్రతి పనిపై రికార్డును ప్రత్యేక అధికారి వారిని నియమించి, విచారణ జరిపించి, ఆర్థిక నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ,జిల్లా పంచాయతి అధికారి,సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఆ మేరకు, జిల్లా పంచాయితి అధికారి ఆదోని డివిజన్ వారికి పంపుతూ, సమగ్ర విచారణ జరిపి, నివేదికను ఇవ్వాలని జిల్లా అధికారులు ఆదేశించారని డి ఎల్ పి ఓ నూర్జాన్ తెలిపారు. పై విషయమై, రచ్చుమర్రి పంచాయితీ కార్యదర్శి మహేష్ పై మంగళవారం గ్రామ సచివాలయంలో ఫోరం ఫర్ ఆర్టీఐ కర్నూలు జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ సమక్షంలో విచారణ చేపట్టారు.ఇందులో భాగంగా భాగంగా 2019 నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి పనులపై ఒక్కొక్కరి కరుణ

పరిశీలించగా పంచాయతీ కార్యదర్శి మహేష్ ఇచ్చిన సమాచారం పై డిఎల్పి నూర్జహాన్ తీరా స్వతంత్ర వ్యక్తం చేశారు. విధులు పట్ల పంచాయతీ రికార్డులను సరిగా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన సమాచారలో కొన్నిచోట్ల ఒకే పనిని రెండుసార్లు నమోదు చేసినట్లు గుర్తించినట్లు ఆమె తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మహేష్ ను ఎందుకు ఒకే పనిని రెండుసార్లు నమోదు చేయించవలసి వచ్చిందో వివరణ అడిగారు. కొన్ని పొరపాట్లు జరిగిందో వాస్తవమే ఒప్పుకున్నారు. మంత్రాలయం మండలం ఆర్డబ్ల్యుఎస్ ఏ ఈ అభివృద్ధి పనులను ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి కొన్ని పనులకు అక్రమంగా బిల్లులు వేయించుకునట్లు ఆయన తెలిపారు. కొన్ని వీధుల్లో గ్రామ సురుతము సొంత నిధులతో పైపులైను వేయించుకుని పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ అక్రమంగా బిల్లులు చేసుకున్నట్లు డిఎల్పీ దృష్టికి తెచ్చారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ని కోర వివరణ కోరగా వారు అందుకు మౌనం వహించారు. చాలాచోట్ల గ్రామంలో డ్రైనేజీ మురుగు వ్యవస్థ సరిగ్గా లేదని డీఎల్పీ దృష్టికి తెచ్చారు. అందుకు ఆమె స్పందించి 15 రోజులకు ఒకసారి మేనేజ్ను శుభ్రంగా ఉంచాలని ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి వేణుగోపాలన ఆదేశించారు. విచారంలో భాగంగా విలేకరులు ఆమెను ప్రశ్నించగా పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన సమాచారం రికార్డులో ఉన్న సమాచారం కొంతమేరకు సరిగ్గా లేదని తమ దృష్టికి వచ్చిందని, పంచాయతీ కార్యదర్శి మహేష్ పై ఉన్నత అధికారులకు పూర్తి నివేదిక సమర్పిస్తానని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పై డిఎల్పియూ నూర్జహాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పద్ధతి పద్ధతి సరిగా మార్చుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒకానొక సమయంలో టిడిపి వైసిపికు చెందినవారు డిఎల్పీఓ ఎదుటే దుర్భాషలాడుకున్నారు. ఏది ఏమైనా అభివృద్ధి పనులపై తప్పుడు సమాచారం ఇచ్చిన మహేష్ పై ఏలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఈ విచారణలో ఈ ఓ ఆర్ డి ప్రభావతి, ఫోరం ఫర్ ఆర్టీఐ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప ఆరోపణలు ఎదుర్కొన్న పంచాయతీ కార్యదర్శి మహేష్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ , సర్పంచ్ సుజాత, గ్రామస్తులు హుసేని, యాగంటి ఈరన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకట్ రాముడు, బండ్రాళ్ల నరసింహులు, కురువ రఘు, బంగారయ్య, మోడల్ స్కూల్ హై స్కూల్ చైర్మన్ వెంకటేష్, చిదానంద జనసేన ఏసేబులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో

డొక్కా సీతమ్మ క్యాంటీన్

పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో క్యాంటీన్ ఏర్పాటు

జగ్గంపేట ఏప్రిల్ 29సూర్య న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ జనసేన నాయకులు ఈరోజు అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు అనంతరం జనసేన నాయకులు మాట్లడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని , నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, టాటా శ్రీను,ఉలిసి ఐ రాజు, సత్తి సోమరాజు, సూరపరెడ్డి నరేష్, రాజనాల శ్రీను,డ్రిల్ మాస్టర్, శ్రీమన్నారాయణ, ఇతరులు పాల్గొన్నారు.

రాయలసీమ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో

టోపీలు పంపిణీ

కర్నూలు ఏప్రిల్ 29సూర్య న్యూస్ : రోజు రోజుకు పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని కర్నూలు నగరంలో రాయలసీమ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో టోపీల పంపిణీ చేశారు.జిల్లా పరిషత్ కార్యాలయంలో టోపీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బత్తిన నవీన్,చంద్రశేఖర్ రెడ్డి లు మాటలతో...ఎండ తీవ్రత రోజు రోజుకు తీవ్రమవుతుందని.. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుందని...ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని స్థానికులకు టోపీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు..సుమారు 300 మందికి టోపీలు పంపిణీ చేసినట్లు తెలిపారు...జర్నలిస్ట్ ల తమ వంతుగా..ఈ కార్యక్రమం చేసినట్లు తెలిపారు...టోపీలు ధరించడం వలన కొంత వరకు వేడి నుండి రక్షణ పొందవచ్చు అని అన్నారు..ఏదైనా ముఖ్యమైన పనులు ఉంటే తప్ప బయటకు రావద్దు అని ఆది కూడా ఉదయం 10 లోపునే వచ్చి పని చూసుకొని వెళ్లాలని లేదా..సాయింత్రం 5:30 తరువాతనే బయటకు రావాలని సూచించారు.తప్పని పరిస్థితులో బయటకు రావాలంటే..నెత్తిన టోపీ లేదా గొడుగు పెట్టుకొని వస్తె ఎండ దెబ్బ తగలకుండా రక్షించుకోవచ్చు అని తెలిపారు...ఎక్కువగా..మంచినీళ్ళు,మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకుంటే మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్టు ఫోరం ఉపాధ్యక్షులు నాగరాజు,అబిద్ భాషా,జాయింట్ సెక్రటరీ రాజేందర్ ప్రసాద్, ట్రెజరర్ సర్దార్ భాషా, జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సేవలు యధావిధిగా కొనసాగించాలి

ఆర్డిటి ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్దించేందుకు చర్యలు చేపట్టాలి

కరువు పీడిత ప్రాంతాల్లో ఆర్థిటి కల్పతరువు: ప్రజాసంఘాల నేతలు డిమాండ్

దేవనకొండ ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : ఆర్థిటి సేవలు యధావిధిగా కొనసాగించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం. నరసారావు లు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ 1969లో విన్సెంట్ ఫెరర్,అన్నే ఫెరర్ దంపతులచే రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డిటి) అనంతపురం జిల్లాలో స్థాపించబడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం, బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి సమాన అవకాశాలు,సంపదను అందరికి అందించడానికి సంస్థను ప్రారంభించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సంస్థను ఏర్పాటు చేసి కరువు పీడిత ప్రాంతాల్లో 'ఫుడ్-ఫర్-వర్క్ కార్యక్రమాన్నిప్రారంభించి తద్వారావేలాదిగా బావులు తవ్వటం,లక్షలాది గృహాల నిర్మాణం,కుష్ఠు వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు,ప్రారంభించి కూలీలను రైతులు గా మార్చడంలో సహాయపడిందన్నారు. గ్రామీణ సమాజంలో పేదరికం, బాధలు, అన్యాయాలను తొలగించి స్థిరమైన అభివృద్ధి ద్వారా సమాజాన్ని సాధికార పరచడం మహిళలు, పిల్లలు, వైకల్యం ఉన్నవ్యక్తులు, గిరిజన వర్గాల అభివృద్ధి కోసం ఆర్డిటి సంస్థ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.విద్య, వైద్యంగృహనిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల ద్వారా పేదల అభ్యున్నతికి తీవ్రంగా కృషి చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలను మెరుగుపరచ డానికి మొబైల్ లైబ్రరీలు ట్యూషన్ స్కూళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా స్కాలర్ షిఫ్ అందిస్తోందన్నారు. బత్తలపల్లి, కల్యాణదుర్గం, కనేకల్లు లోలి రెండు సెకండరీ

ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్కేర్ సెంటర్ స్థాపించిందని ఇక్కడ రోజువారీగా 3,000 మంది పేదవారు ఈ ఆసుపత్రుల సేవలను వినియోగించు కుంటున్నారన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆదాయ ఉత్పత్తి కార్యక్రమాలు, వృత్తిశిక్షణలు, మహిళల భద్రత, సమానత్వం కోసం పలు కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. వైక్యల్యంతో బాధ పడుతున్న వారి కోసం కమ్యూనిటీ బేస్డ్ రిహాబిలిటేషన్ సెక్టర్ స్థాపించి కృత్రిమ అవయవాలు, పునరావాస కేంద్రాలు ఉపాధి అవకాశాలు అందిస్తోందన్నారు. వేలాది మంది రైతులకు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు అందించి, నీటి ఆదా,ఉత్పత్తి పెంపు సాధిం చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణం, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్న దన్నారు. 2012లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ నుండి గృహ నిర్మాణంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపు లభించిందన్నారు. ఫెరర్ మరణానంతరం ఆయన కుమారుడు మంచో ఫెరర్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. పేదల సంస్థగా పేరొందిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (అర్డిటి) నెత్తిన కేంద్ర ప్రభుత్వం బాంబు పేల్చిందన్నారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫిసిఆర్ఏ) కింద వివిధ దేశాల నుంచి ఆర్టీటీకి అందుతున్న సహాయానికి సంబంధించి రెన్యూవల్ పునరుద్ధరణను నిలిపివేయడాన్ని ఆయన ఖండించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులే కాకుండా నేరుగా విదేశాల నుంచి నిధులు తెచ్చి, అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం మంచో ఫెరర్ కృషి చేస్తున్నారన్నారని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సంస్థ చేపట్టిన సేవలు ప్రస్తుతం ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు విస్తరించాయన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో రాయలసీమ ప్రాంతంలో రాజకీయాల కతీతంగా పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు సమాయత్త మవుతున్నారని తెలిపారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి,ఆర్డిటి సంస్థకు వివిధ దేశాల నుండి అందే ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్ధరించే విధంగా తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం మండల సీనియర్ నాయకులు తిమ్మప్ప, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

సాగు నీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : ఏళ్ల తరబడి పేరుకుపోయిన సాగునీటి పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాగు నీటి పన్ను వసూళు ,, ఆయకట్టు స్థిరీకరణపై ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సాగునీటి కాలువల ద్వారా సాగు చేసిన భూములకు నీటిపారుదల రుసుం వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కెసి కెనాల్ ద్వారా 1,62,854.46 ఎకరాలకు, ఎస్ఆర్బిసి ద్వారా 1,53,034.8 ఎకరాలకు, తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా 1,28,246.73 ఎకరాలకు, మైలవరం రిజర్వాయర్ ద్వారా 740.21 ఎకరాలకు, శివ భాష్యం సాగర్ ప్రాజెక్టు ద్వారా 12,092 ఎకరాలకు, 104 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 40,056.79 ఎకరాలకు నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. అందుకు గాను మాన్యువల్ ప్రకారం దాదాపు 20 కోట్ల డిమాండ్ మేర సాగునీటి పన్ను వసూళ్లు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో ఉన్న 360 గ్రామాల నుండి నీటి పన్ను వసూలు చేయడం

జరుగుతోందని మిగిలిన 104 గ్రామాలకు నీటి పన్ను వర్తించరాదన్న అంశంపై ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది పునఃపరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నీటి పన్ను కోసం 338 గ్రామాల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని పెండింగ్ ఉన్న 24 గ్రామాల వివరాలను కూడా బుధవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు పాత బకాయిలు, 1431 ఫసిలి వరకు నీటి పన్ను మొత్తం దాదాపు 20 కోట్ల రూపాయలుగా లెక్కించడం జరిగిందని, లెక్కించిన మొత్తాన్ని త్వరితగతిన వసూలు చేసేలా

చర్యలు తీసుకోవాలన్నారు.సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి 21,300 ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ను ఆయకట్టు స్థిరీకరణ చేసేలా రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నీటిపారుదల శాఖ సూపరింటెండ్ ఇంజనీర్లు రెడ్డి శేఖర్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థల పరిశీలన చేసిన

జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

జగ్గంపేట ఏప్రిల్ 29సూర్య న్యూస్: జగ్గంపేట గ్రామంలో కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడ) ఆధ్వర్యంలో జగ్గంపేట కోనేటి వద్ద నుండి గోకవరం రోడ్డులోని డిగ్రీ

కాలేజీ వరకు మెయిన్ రోడ్డుకు సెంట్రల్ లైటింగ్, సచివాలయం 2 ఎదురుగా వ్యాయామశాల, జగ్గంపేట శివారు కోనేటి చెరువును చిన్నపిల్లల ఆట స్థలం గాను, వాకింగ్ ట్రాక్ గాను అభివృద్ధి చేయడానికి మంగళవారం కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రామారావు తో కలిసి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ స్థల పరిశీలన చేసి ప్రపోజల్స్ పంపించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, నీలం శ్రీను, బోదిరెడ్ల సుబ్బారావు, మారిశెట్టి రాధా, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, కోడూరి రమేష్, బొడ్డేటి సుమన్, పుర్రె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా రెండోసారి మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక,ప్రమాణ స్వీకారం

అధ్యక్షుడిగా రాయించు నరసింహ,కార్యదర్శి మేడిపల్లి సైదులు,కోశాధికారి రాచమల్ల వెంకన్న

మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవాన్ని మిర్యాలగూడ పట్టణంలోని సుందనగర్ ఆఫీసులో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి అలగడప గిరిధర్ నాయి,నలగొండ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు నేలపట్ల రమేష్ లు పాల్గొన్నారు.

అనంతరం నూతన అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నుకోబడిన రాయించు నరసింహ, కార్యదర్శి మేడిపల్లి సైదులు, కోశాధికారి రాచమల్ల వెంకన్న లను శాలువాలతో సన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉంటే సాధించలేనిది ఏది ఉండదని ఐక్యమతమే మహాబలమన్నారు. ఏదైనా సంఘంలో సమస్యలు ఉన్న తమకు తెలియజేసినట్లయితే తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,వాట్సప్ గ్రూపులలో మెసేజ్ ల ద్వారా సంఘం విషయాలు తెలిప కూడదని,నేరుగా సంఘం ఆఫీస్ కి వచ్చి సంఘం అభివృద్ధి, సంబంధిత విషయాలను వివరించాలన్నారు.ప్రతి ఒక్కరూ ఈగోలకు పోకుండా సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుడు సహాయ సహకారాలు అందించా లన్నారు.మన సంఘంను కాపాడుకునే బాధ్యత మన మీదే ఉందని మరోసారి గుర్తు చేశారు.అదేవిధంగా బిల్డింగ్ కమిటీ వారు,నూతనంగా ఎన్నుకోబడ్డ సంఘ సభ్యులు అందరు కలసి తమ యొక్క సంఘ భవనం పూర్తి చేసే అంతవరకు అందరూ సమన్వయంతో ముందుకు నడిచి సంఘం యొక్క బిల్డింగ్ ని నిర్మించాలని కోరారు. నూతన బిల్డింగ్ కమిటీ అందరి సహకారంతో బిల్డింగ్ ని నిర్మించి అన్ని విధాల సౌకర్యాలతో నాయి బ్రాహ్మణుల ఐక్యత చాటి చెప్పే విధంగా భవన నిర్మాణం జరుగుతుందన్నారు.నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు అందరూ నూతన కార్యవర్గం ఎన్నుకోబడ్డ వారి సూచనల మేరకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం నూతన కమిటీ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి,నూతన కార్యవర్గమునకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు కృష్ణ మూర్తి,మాజీ గౌరవ అధ్యక్షులు కేతేపల్లి యాదగిరి,జంపాల సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులు హనుమంతు,గోలి యాదగిరి,నాగబెల్లి యాదగిరి, జాజాల శ్రీను,ఇటికాల సత్యనారాయణ,సీనియర్ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు, సర్వ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవులలో ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలు

ప్రభుత్వ ఆదేశాలను పాటించాలి

ఎంఈఓ 1,2 -జగన్నాథం,సత్యనారాయణ

హొళగుంద ఏప్రిల్ 29 సూర్య న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ప్రైవేటు,అన్ ఎయిడెడ్ పాఠశాలలు వేసవికాలంలోని సెలవులలో ప్రభుత్వ ఆదేశాలను

తూచా తప్పకుండా పాటించాలని ఎంఈఓ 1 2 జగన్నాథం సత్యనారా యణ లు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి ప్రైవేటు,అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యం వారు రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చిన అకాడమిక్ క్యాలెండర్ లో ఉన్నటువంటి ఆదేశాలను అనుసరించి ఏ ఒక్కరూ కూడా వేసవి సెలవులలో పాఠశాలలను నిర్వహించరాదని సూచించారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఉపాధ్యాయుల చేత ఇంటింటి ప్రచారాలు చేయటం కానీ అడ్మిషన్లు నిర్వహించటం కానీ ఫ్లెక్సీలు కట్టడం కానీ చేసినట్లయితే అట్టివారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని ఇందులో భాగంగానే వారి పాఠశాలల రికగ్నైజేషన్ను క్యాన్సిల్ చేయడానికి మండల విద్యాశాఖాధికారులు ఉన్నతాధికారులకు నివేదికలు పంపటం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్నటువంటి ట్రాన్సిషన్ కార్యక్రమం నేడు సాయంత్రం ఐదు గంటల లోపు 100% పూర్తి చేయాలని , లేకపోతే అలాంటి పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకోబడతాయని కావున ప్రైవేట్,అన్ ఎయిడెడ్ పాఠశాలలు ప్రభుత్వ మరియు విద్యాశాఖ ఆదేశాలను పాటించాలని వారు సూచించారు.

శంకర భగవత్పాదుల...

జయంతి వేడుకలు ప్రారంభం

ఆళ్ళగడ్డ ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : వైశాఖ శుద్ధ పంచమి జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ

ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ పట్టణం, మల్లిఖార్జున శాస్త్రి వీధిలోని శ్రీ ఆదిశంకరాచార్య మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు, మే 2వ తేది శుక్రవారం శ్రీ ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రముఖ సంస్కృత పండితులు డాక్టర్ దివి హయగ్రీవాచార్యులచే శంకర వైభవంపై ధార్మిక ప్రవచనం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాలు ప్రారంభం సందర్భంగా మొదటిరోజు భక్తితత్వంపై విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్ ప్రవచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సమన్వయకర్త సి.రామకృష్ణ, శ్రీ ఆదిశంకరాచార్య మందిర నిర్వాహకులు కాశీభట్ల వెంకట విజయలక్ష్మి, అడ్వకేట్ సాయి స్వరూప్, సత్య ప్రసాదు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీ ఆదిశంకర సేవా సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోటార్ల దొంగలను...

పట్టుకున్న రైతులు

పులివెందుల ఏప్రిల్ 29సూర్య న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని అరటి తోటల్లో వరుస దొంగతనాలు రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

సోమవారం రాత్రి పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని వెంకటాపురం గ్రామం లోని అరటి తోటలో దొంగతనానికి వచ్చినటువంటి దొంగలను ఇద్దరిని రైతులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. కొంతకాలం నుంచి వెంకటాపురం, వెలమవారి పల్లి తదితర ప్రాంతాల్లోని తోటలలోని విద్యుత్ మోటార్ల వైర్లు, స్టార్టర్లు, ఫీజు క్యారియర్లను దొంగలు తీసుకొని వెళుతున్నారు. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తోటల్లో దొంగలకు కాపలా కాస్తూ నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని రైతులు పేర్కొంటున్నారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరితో సమాచారాన్ని రాబట్టి దొంగలందరిని కట్టడి చేయాలని రైతులు పేర్కొంటున్నారు.

విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే వసంత

ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : ఈ విద్యాసంవత్సరంలో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థినికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు నగదు ప్రోత్సా

హం అందజేసి అభినందించారు. కొండపల్లిలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో టెన్త్ చదివిన దేవరకొండ జ్యోత్స్న 581 మార్కులు సాధించి ఇబ్రహీంపట్నం మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఇబ్రహీంపట్నంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదుని విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులు మంగళవారం ప్రత్యేకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు విద్యార్థినిని అభినందిస్తూ పదో తరగతిలోనే కాకుండా ఇంటర్మీడియట్లో కూడా మంచి మార్కులు సాధించాలని అన్నారు. అత్యధికంగా మార్కులు సాధించిన జ్యోత్స్నకు రూ. 15 వేలను ప్రోత్సాహకంగా అందించారు.ఉన్నత చదువులకు కూడా తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.

నెట్టెం రఘురాంకు ఏపీ ఎంపీఏ శుభాకాంక్షలు

జగ్గయ్యపేట ఏప్రిల్ 29 సూర్య న్యూస్ కేడిసిసి బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాంను మంగళ వారం నియోజకవర్గ ఏపీఎంపీఏ

జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు కాకర పర్తి వెంకట రమేష్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో సంఘ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి, పుష్పగు చ్ఛం ఇచ్చి అభినందించారు.భవిష్యత్తులో సహకార బ్యాంకింగ్ రంగంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఏపీ ఎంపీఏ ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, బేతు రంగా , అమర్ సింగ్, బుడ్డి నాగేశ్వరరావు పుష్పలత, దేవరకొండ శ్రీనివాసరావు, తాళ్లూరు దుర్గా,హనుమంతు, మాదిరాజు సుబ్బారావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పహల్గాంలో అమరులకు జనసేన పార్టీ నివాళులు

మంత్రాలయం ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : మంగళగిరిలోని సి కె కన్వెన్షన్ నందు పహల్గాం అమరవీరులకు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ నందు నివాళులర్పించాలని సోమవారం 28 వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఆదేశం మేరకు రాష్ట్ర మంత్రివర్యులు, జనసేన పార్టీ %ూూజ% చైర్మన్ నాదెండ్ల మనోహర్ కాన్ఫరెన్స్ కాల్ లో మంగళగిరి కి రావాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగానే మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి, ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి లక్ష్మన్న హాజరై నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నియోజకవర్గాల ఇన్చార్జిలు హర్షద్, మల్లయ్య, రాంబాబు, అశోక్, బ్రహ్మం, రవికుమార్ మొదలగు నాయకు లు హాజరయ్యారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ జనసేన





పార్టీ నియోజకవర్గాల ఇన్చార్జులు మరియు రాష్ట్రంలోని వివిధ హోదాల్లో ఉన్న జనసేన నాయకులు అందరితో కలిసి పహల్గాం అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక మెంబర్ అయిన కీర్తిశేషులు మధుసూదన్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి 50 లక్షలు రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు. భారతదేశంలోని కొందరు నాయకులు సెక్యులర్ ముసుగులో పాకిస్తాన్ కు జై కొడుతున్నారని అలాంటి వాళ్ళు భారత దేశం వదిలి పాకిస్తాన్ కి వెళ్లొచ్చు కదా అని కే పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమయంలో భారతదేశమంతా ఒకే మాటపై నిలబడాలని ఉగ్ర మూకల అంతు చూడాలనికె.పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు

కడుమూరు లక్ష్మీదేవి నేత్రదానం

పులివెందుల ఏప్రిల్ 29సూర్య న్యూస్: పట్టణం కచేరి రోడ్ లోని నాగయ్య ఆశ్రమంలో నివాసం ఉంటున్న కడుమూరు లక్ష్మీదేవి (50 సంవత్సరాలు) మంగళవారం మరణించడం తో ఆశ్రమం నిర్వాహకులు రమాదేవి, అంధుల ఆశ్రమం నిర్వాహ కులు రామ్ మోహన్ , వెంకటేష్, వెంకటమ్మ, గంగమ్మ, లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నిషియన్ హరీశ్, తో కలిసి అంధుల ఆశ్రమం వెళ్ళి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్, నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన 7093204537,లేదా 9966509364, లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులకు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

మత్స్యకార పరిహారం...

10నుండి 20వేలకు పెంపు

యజమానులు మత్స్యకార లబ్ధిదారుల హర్షం వ్యక్తం

కాకినాడ బ్యూరో ఏప్రిల్ 29 సూర్య న్యూస్ ప్రతీ ఏటా వేట విరామ సమయంలో మత్స్యకారుల అందించే వేట పరిహారాన్ని 10వేల నుంచి 20వేలకు పెంపు పట్ల కాకినాడ

నగరానికి చెందిన బోటు యజమానులు, మత్స్యకార లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఉప్పుటేరులో బోటుపైన తమ అభిమానాన్ని చాటుకున్నారు. మంగళవారం స్థానిక ఏటిమొగ రోడ్డులో ఉన్న బోటు యజమానుల కార్యాలయం వద్ద నుంచి జగన్నాధపురం వంతెన వరకు ఉప్పుటేరు గుండా బోట్లతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు కు ధన్యవాదాలు ప్రకటించారు. ఈ సందర్భంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) మాట్లాడుతూ వేట విరామ సమయంలో మత్స్యకారులకు పదివేల నుంచి 20వేల రూపాయలు ప్రకటించిందన్నారు. ఇప్పటికే చాలామందికి లబ్ధిదారులకు వారి ఖాతాలో నగదు చేరాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు పరిహారం ఇవ్వకుండా మాయమాటలతో వారిని అప్పటి సీఎం జగన్ మోసం చేశారన్నారు. ఒక్క కాకినాడ నగరంలోనే 390 బోట్లు ఉన్నాయని వారిలో నాలుగు వేల మంది లబ్ధిదారులున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే వనమాడి పై బోటు యజమానులు, లబ్ధిదారులు పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో బోటు యజమానుల సంఘం అధ్యక్షుడు సంగాని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మల్లాడి రాజు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బలసాడి రంగారావు, బోటు యజమానులు నాటి బాబు, పాలెపు ధర్మారావు, లంకాడి రాజు, సంగాని బుజ్జి, చింతా పేర్రాజు, చెక్కా లక్ష్మణ్, లంకే నూకరాజు, పంతాడి రాజు, కొంపెల్ల రాంబాబు టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్‌కు

ఏజెంట్ల శుభాకాంక్షలు

జగ్గయ్యపేట ఏప్రిల్29 సూర్య న్యూస్ జగ్గయ్యపేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా నామాల వెంకట సత్యప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా

ఎల్ఐసి ఏజెంట్లు ఆయనను శాలువాతో సత్కరించారు. సత్య ప్రసాద్ 2017 లో నందిగామ బ్రాంచ్ (ఎస్ ఓ) లో మొదట బి ఎం గా బాధ్యతలు చేపట్టి అనంతరం హైదరాబాదులో వివిధ బ్రాంచ్ లలో బ్రాంచ్ మేనేజర్ గా పనిచేశారు. అనంతరం మే 30, 2024 న జగ్గయ్యపేట ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తూ ఇక్కడే సీనియర్ బ్రాంచి మేనేజర్ గా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏజెంట్లు సత్యప్రసాద్ ను రాబోయే కాలంలో మరిన్ని పదవులు పొందాలని ఆశిస్తూ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఈసీ మెంబర్ పిసి వెంగళరావు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ జి మురళీకృష్ణ, బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం కొండయ్య, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సంజీవరావు, బ్రాంచ్ గౌరవ సలహాదారులు ఎస్ పుల్లారెడ్డి, ఏజెంట్లు ఎం నరసింహారావు, పి పూర్ణచంద్రరావు, యు రామారావు, జె వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే జి ఎస్ రావుని

పరామర్శించుట

తాళ్లపూడి ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షుడు , కొవ్వూరు మాజీ శాసనసభ్యులు అలాగే ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు అలాగే మా పెద్దేవం గ్రామ కాపురస్తులు,నా రాజకీయ గురువు అయిన జిఎస్ రావు ని ఈ రోజు హైదరాబాదులో గచ్చిబౌలి %ూ.×.+% హాస్పిటల్ నందు పరామర్శించిన వైఎస్ఆర్సిపి పార్టీ తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోట రామకృష్ణ, ప్రముఖ సినీ నిర్మాత నట్టం సుబ్బారావు ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు ఉన్నారు .

ప్రతిభను చాటిన విద్యార్థులను...

అభినందించిన ఎమ్మెల్యే బండారు

ఆలమూరు ఏప్రిల్ 29 సూర్య న్యూస్: పది పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.

మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ప్రధమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో అలాగే అన్ని పాఠశాలలలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను సాలువాలతో ఘనంగా సత్కరించి, మెమెంటోలు అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 బి అప్పాజీ, ఎంఈఓ 2 పివీ సుబ్బరాజు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో 29 యూనిట్లకు రూ.4.50 కోట్లు మేర...

రాయితీల మంజూరు

సింగిల్ డెస్క్ పోర్టల్ క్రింద 43 దరఖాస్తులు ఆమోదం

పీఎం విశ్వకర్మ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజ కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్, పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి, ఎల్డీఎం రవీందర్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు 46 దరఖాస్తులు అందగా సింగిల్ డెస్క్ పోర్టల్ క్రింద 43 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తూ ఆమోదం తెలిపారు. మిగిలిన మూడు దరఖాస్తులను నిర్దిష్ట గడులోపు తగు చర్యలు తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ ఫ్యాక్టరీస్ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 29 యూనిట్లకు మొత్తం 4.50 కోట్ల విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ యూనిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న నేపథ్యంలో డోన్ మండలం జలదుర్తి గ్రామంలో 36.09 ఎకరాల్లో ప్రారంభించే అవకాశం ఉందని ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొనేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 3179 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, పెండింగ్ ఉన్న 1800 దరఖాస్తులను కూడా స్టేజి 3కి తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా స్కిల్ కమిటీకి కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయండి.జిల్లాలో ఉన్న స్కిల్ హబ్స్ కు కేటాయించిన లక్ష్యాలనుటిని లక్ష్యాలన్నింటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న అన్ని రకాల శిక్షణలలో ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్ మరియు జాబ్ మేళాలు, ఇండస్ట్రియల్ లో వివిధ ట్రైనింగ్ ల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీమోహన్, పాలిటెక్నిక్ కాలేజ్, ఐటిఐ కాలేజ్, సీడ్ ఆప్ సిబ్బంది, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు 100 స్టాపర్స్ మొబైల్ ట్రాఫిక్ బారికేడ్లు ను అందజేసిన

కాకినాడ మెడికవర్ హాస్పిటల్ యజమాన్యం

కాకినాడ బ్యూరో ఏప్రిల్ 29 సూర్య న్యూస్ మెడికవర్ హాస్పిటల్ కాకినాడ వారు 100 ట్రాఫిక్ స్టాప్పర్స్ (బారికేడ్లు)ను కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కి అందజేశారు.

వీటిని కాకినాడ పోలీస్ శాఖ వారు ప్రజలు సౌకర్యార్ధం,రోడ్డు ప్రమాదాలను నివారణకు, వాహనాలు యొక్క వేగాన్ని నియంత్రించుట కొరకు ట్రాఫిక్ రెగ్యులేషన్ కొరకు జిల్లా వ్యాప్తంగా వినియోగిస్తామని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్ డి పి ఓ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం ఎస్ డి పి ఓ శ్రీహరి రాజు, స్థానిక పోలీస్ అధికారులు, మెడికవర్ హాస్పిటల్, కాకినాడ సెంటర్ హెడ్ ఎం శుభాకర్ రావు, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ గా సాదిక్ ఎన్నిక

ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 29 సూర్య న్యూస్ పట్టణంలో టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడి ఎన్నికల నేడు బళ్లారి సాదిక్ ఎన్నికైనట్లు తెలిపారు. బైక్

అసోసియేషన్స్ నూతన ఎన్నికల నిర్వహించినట్లు అసోసియేషన్ సభ్యులు నాగరాజ్ అనీఫ్ ఖలీల్ అహ్మద్ తెలిపారు. నూతన అధ్యక్షుడు బళ్లారి సాదిక్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నందుకు గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం, మంత్రాలయం, మండలాలకు సంబంధించిన మెకానికులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మెకానికులకు ఎల్లవేళలా వారికి అన్నదండగా ఉంటామని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీ జాయింట్ సెక్రెటరీ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు షబ్బీర్, షరీఫ్, బాషా, యూసఫ్, ఖాసీం, ఇస్మాయిల్ మంత్రాలయం చాంద్ , ఇస్మాయిల్, మల్లీ, జగదీష్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్వర్గధామం రాయదుర్గం

ఔస్థాహికులకు అన్ని రకాలుగా సహకరిస్తాం.

రాయదుర్గం ఏప్రిల్ 29 సూర్య న్యూస్ పరిశ్రమల ఏర్పాటుకు రాయదుర్గం ఓ స్వర్గధామమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వినోదకుమార్ అధ్యక్షతన రాయదుర్గం పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మంగళవారం ఔస్థాహిక పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పారిశ్రామిక వేత్తలను ద్దేశించి కాలవ మాట్లాడుతూ. అత్యంత వెనుకపడ్డ రాయదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి కి చిరునామాగా మార్చటానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమ లు పెట్టడానికి ముందుకు వచ్చే వారికి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. వారిపై ఎలాంటి రాజకీయ వత్తిళ్ళు ఉండవని సూచించారు. స్వేచ్ఛగా పరిశ్రమలు నడుపుకోవచ్చన్నారు. ప్రజలు కూడా శాంత స్వభావులని, భూమి అందుబాటు ధరల్లో లభిస్తుందన్నారు. ముఖ్యంగా ముడి ఖనిజం, నీటికి ఎలాంటి ఢోకా లేదన్నారు. అవసరమైన కూలీలు అందుబాటులో ఉన్నారని, ఎందులోనైన సాంకేతిక నైపుణ్యం కలిగిన వారి అవసరం ఉండాలంటే.ఇక్కడి యువతకే ఆయా విభాగాల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాలా అనువైన వాతావరణం, వసతులు ఉన్నాయన్నారు. పారిశ్రామిక వేత్తలు రాకపోకలకు బళ్లారి లోని విమానాశ్రయం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పౌర విమానయాన శాఖామంత్రి సహకారంతో దీన్ని మరింత అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాంతంపై అభిమానంతో అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారన్నారు. నెమకల్లు పర్యటన సందర్భంగా కలెక్టర్ తో కలసి ఇక్కడ పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రత్యేక పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆయన సుముఖత వ్యక్తపరిచారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కావాలి, ప్రజలకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలన్నదే తన కొరికన్నారు. బళ్లారి లో ఇదివరకే పరిశ్రమలు నిర్వహిస్తున్న వారి తదుపరి విస్తరణకు రాయదుర్గాన్ని ఎంపిక చెలుకోవచ్చనన్నారు. ఆలాగే రెండో యూనిట్ పెట్టదలచిన వారు, కొత్తగా పెట్టాలని బావించెవారు ఎవరైనా సరే ఈ ప్రాతాన్ని ఎంపిక చేసుకోవాలని కాలవ కోరారు.

పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే అనుసంధానం ఎంతో అవసరం..

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

పారిశ్రామిక కారిడార్లలో రైల్వేలైన్ల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించిన మంత్రి టి.జి భరత్

కర్నూలు ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వేగంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై టి.జి భరత్ చర్చించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నోడ్స్ హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్ నోడ్, చెన్నై- బెంగుళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నోడ్‌లకు రైల్ కనెక్టివిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించి వినతిపత్రం అందజేశారు. ఓర్వకల్ నోడ్ కింద దూపాడు రైల్వే స్టేషన్ నుండి ఓర్వకల్ మీదుగా బేతంచర్ల వరకు కొత్త కార్డ్ రైల్వే లైన్ అభివృద్ధి, ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 53 కిలో మీటర్లు అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో పాటు కృష్ణపట్నం రైల్వే స్టేషన్ నుండి ఓబులవారిపల్లె- కృష్ణపట్నం సెక్షన్ నుండి కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 12 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలన్నారు. ఓర్వకల్ మరియు కృష్ణపట్నం నోడ్‌లను ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు ఇంటిగ్రేటెడ్ మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్కులతో స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి అభివృద్ధి చెందితే 4 లక్షలకుపైగా ప్రత్యక్షంగా,

పరోక్షంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయనని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులతో సహా సుమారు రూ. 55,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో ముఖ్యమని చెప్పారు. ఇది రాష్ట్రం యొక్క ఆర్థిక వృద్ధికి అత్యంత అవసరమన్నారు.ఎన్ఐసిడిఐటి ఫ్రేమ్‌వర్క్ కింద మూడు పారిశ్రామిక కారిడార్లలో మూడు నోట్లను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ప్రస్తుతం చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్ ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్, వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కింద కొప్పర్తి నోడ్‌లను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు తెలిపారు. 73వ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ సమావేశంతో పాటు డిపిఐఐటి సమావేశాల్లో రాష్ట్రంలోని అవసరమైన పారిశ్రామిక నోడ్‌లకు రైలు కనెక్టివిటీని అందించాలని సూచించిందని కేంద్ర మంత్రికి వివరించారు. ఓర్వకల్, కృష్ణపట్నం నోడ్‌లకు ప్రతిపాదిత రైల్వే సైడింగ్/లైన్ల అభివృద్ధిని చేపట్టడానికి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను రైల్వే మంత్రిత్వ శాఖ వీలైనంత త్వరగా ఆమోదించేలా చూడాలని ఆయన కోరారు.ఈ నోడ్‌లకు రైలు కనెక్టివిటీని మెరుగు పరచడం వల్ల లాజిస్టిక్స్ పార్కులు, కార్గో టెర్మినల్స్, ఓడరే వులకు వస్తువులను తరలించేందుకు వీలుంటుందన్నారు.

వీరశైవాగమ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు

అభినందన సమావేశం

ఆగమవిద్య ఎంతో గొప్పదైన విద్య : ఈఓ ఏం. శ్రీనివాసరావు

శ్రీశైలం(దేవస్థానం) ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : దేవస్థానం నిర్వహిస్తున్న వీరశైవాగమ పాఠశాలలో ప్రవేశం పొంది, మొత్తం 6 సంవత్సరాల వీరశైవాగమ కోర్సును పూర్తి చేసిన

విద్యార్థులను అభినందించేందుకుగాను మంగళవారం రోజున అభినందన సమావేశం నిర్వహించబడింది. 2018 – 19 విద్యాసంవత్సరంలో ప్రవేశాన్ని పొందిన మొత్తం 25 మంది విద్యార్థులు దేవస్థానం పాఠశాలలో ప్రవేశ, వర, ప్రవర కోర్సులను పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగానే ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో ఈ అభినందన సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆగమవిద్య ఎంతో గొప్పదైన విద్య అని అన్నారు. ఆగమ విద్యను నియమనిష్ఠలతో అభ్యసించవలసి ఉంటుందన్నారు. దేవస్థానం పాఠశాలలో ఆరు సంవత్సరాల వీరశైవాగమ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులందరికీ శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి వార్ల కృపా కటాక్షాలతో మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఇంకా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆగమ విద్యను మరింతగా సాధన చేస్తూ, మరింత మందికి ఆగమ విద్యను నేర్పి, తాము విద్యనభ్యసించిన దేవస్థానం పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులందరూ కూడా నిరంతర పఠనంతో సంస్కృతం, జ్యోతిషం, వాస్తు మొదలైన అంశాలపై మరింత అవగాహనను పెంచుకోవాలన్నారు. విద్యార్థులందరు అర్చక వృత్తిని స్వీకరించిన తరువాత ఆయా ఆలయాలలో త్రికరణశుద్ధిగా పూజాదికాలు నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా ఆయా ఆలయాలను సందర్శించే భక్తులకు సనాతన ధర్మం, ఆచార సంప్రదాయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ దేవస్థానం ఆగమ పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ తాను స్వయంగా అన్నవరం దేవస్థానం, కాంచీపురంలోని కంచిమఠ పాఠశాలలను పరిశీలించడం జరిగిందన్నారు. తరువాత విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులందరికీ శ్రీస్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేయబడ్డాయి. కార్యక్రమములో స్వామివారి ఆలయ ఉపప్రధానార్చకులు మరియు ఆగమపాఠశాల ప్రిన్సిపల్ మఠం శివశంకరయ్యస్వామి, పర్యవేక్షకులు డి. నాగేశ్వరరావు, పాఠశాల ఆంగ్ల అధ్యాపకులు డి. లక్ష్మీనారాయణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

లారీ ఓనర్ల సమస్యల...

పరిష్కరిస్తామని సీపీవో హామీ

నిబంధనలను అనుసరించి రవాణా సాగిస్తున్నాం-లారీ ఓనర్స్ అసోసియేషన్

ఓబులవారిపల్లి ఏప్రిల్ 28 సూర్య న్యూస్: మంగంపేట లారీ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరిస్తామని సిపిఓ సుదర్శన్ రెడ్డి హామీ ఇవ్వడం

జరిగిందని యూనియన్ సభ్యులు తెలిపారు. చీఫ్ ప్రాజెక్టు ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగంపేట లారీ డ్రైవర్స్ ఓనర్స్ ప్రెసిడెంట్ కేశవులు,వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో లారీ డ్రైవర్,ఓనర్లు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. మైనింగ్ నిబంధనల ప్రకారం నిర్ణీత వేగంతో వాహనాలు నడపడం,మంచినీరు సౌకర్యం కల్పించడం హెవీ లైసెన్స్ కలిగిన వారిని డ్రైవర్లుగా నియమించడం,రవాణా నిబంధనల ప్రకారం ఫిట్నెస్ కలిగిన వాహనాలని ముగ్గురాయి తరలింపుకువినియోగించడంజరుగుతుందన్నారు. మంగంపేటలో గత 20 సంవత్సరాలుగా ఏపీఎండిసి సమస్త నందు ప్రతిరోజు 300 లారీలు ముగ్గురాయి ముడికనిజం ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. ఏపీఎండీసీ యాజమాన్యం,సిపిఓ మరియు ఎస్పీఎఫ్ అధికారుల సూచనలు ఆదేశాల మేరకు కొనసాపుతున్నాయని తెలిపారు. లారీ డ్రైవర్ ఓనర్స్ సమస్యలను తీసుకువెళ్లిన సత్వరమే పరిష్కారం చూపుతుండడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రెటరీ సిగమాల రవిశంకర్ రెడ్డి,ట్రెజరర్ రాజగోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొటారు మణి,కుప్పాల నాగరాజు, పి సుబ్రహ్మణ్యం రెడ్డి,కే సుబ్రహ్మణ్యం రెడ్డి లారీ డ్రైవర్ ఓనర్ అసోసియేషన్ నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

సంగమేశ్వరం,కొలనుభారతీ పుణ్య క్షేత్రాలలో

ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు

నంద్యాల ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : కొత్తపల్లి మండలం నల్లమల అటవీ సమీపంలోని కృష్ణా నది ఒడ్డున వెలసిన సప్త నదుల కలయిక, నివృత్తి సంగమంగా ఉన్న పురాతన శ్రీ

లలితా సంగమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. సంగమేశ్వర ఆలయ ప్రధానార్చకులు తెలకపల్లి రఘురామశర్మ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి పూర్ణకుంభ స్వాగతం పలికి మూల విరాట్ శ్రీ లలితా సంగమేశ్వర స్వామి వార్లకు బిల్వార్చన, జలాభిషేకం, పంచామృతాభిషేకం, అర్చన, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు తెలకపల్లి రఘురామ శర్మ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తీర్థ ప్రసాదం అందించి ఆశీర్వదించారు. అలాగే కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపంలోని నల్లమల అరణ్యంలో చారుఘోషిని నది ఒడ్డున వెలసి ఏకంగా దేశం పేరుతో ప్రఖ్యాతిగాంచి నిత్య పూజలు అందుకుంటున్న చదువులతల్లి సరస్వతీ ఆలయం శ్రీ కొలనుభారతీ ఆలయం, సప్త శివాలయాలు, శ్రీ జనార్దనస్వామి ఆలయాల్లో మంగళవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. కొలనుభారతీ ఆలయ పూజారులు శ్రీనివాసశర్మ, చక్రపాణి శర్మలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి శ్రీ కొలను భారతమ్మకు, సప్త శివాలయాల్లో, శ్రీ జనార్ధన్ స్వామి వార్లకు పూజలు చేయించి తీర్థ ప్రసాదం అందించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సంగమేశ్వరం, కొలను భారతీ పుణ్య క్షేత్రాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భక్తులకు హామీ ఇచ్చారు.

సమస్యలను పరిష్కరించేంతవరకు రిలే నిరాహార దీక్షలు విరమించము

ఆర్టిసి ఎన్ ఎం ఏ యు ఏ కమిటీ

హిందూపురం ఏప్రిల్ 29 సూర్య న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా ఏపీ పిటిడి ఆధ్వర్యంలో అనేక సమస్యల పైన మార్చి 25 న ఎండి కి ఎన్.ఎం.యు.ఏ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. సమస్యలు పరిష్కరించుటలో విఫలమైనం దున మూడు పర్యాయములు నిరసన తెలియజేసినప్పటికీ కూడా ఏమాత్రం చలనం లేకపోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాలుగవ పర్యాయంగా రెండు రోజుల రిలే నిరాహార దీక్షలలో భాగంగా హిందూపురం డిపో నందు డిపో కార్యదర్శి వెంకటేశ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి , రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం నాయక్ , షబ్బీర్ , రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారెడ్డి హాజరై నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1/2019 ఉద్యోగ భద్రత సర్కులర్ వెంటనే అమలు చేయాలని ఈ హెచ్ ఎస్. స్థానంలో ఏపీ.ఎస్.ఆర్టీసీ

లోని పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని ,నాలుగు సంవత్సరములుగా నిలిచిపోయిన అన్ని క్యాటగిరీల ప్రమోషన్లను వెంటనే కల్పించాలని , అక్రమ సస్పెన్షన్లు, అక్రమ రిమూవల్స్ రద్దు చేయాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ ను 150 రూపాయల నుంచి 400 పెంచాలని, సిక్కు లీవులకు పూర్తి జీతం ఇవ్వాలని, మహిళలకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని ,తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు రంగనాథ్, డిపో కార్యదర్శి వెంకటేష్ డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్ , గ్యారేజ్ అధ్యక్షులు ఎం. రవీంద్ర , గ్యారేజ్ కార్యదర్శి జి. రాంప్రసాద్ , అధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగుల హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

83 సంవత్సరాల తర్వాత ముస్లింకు....

మున్సిపల్ చైర్మన్ పదవి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన ప్రతి వర్గానికి అధికార ఫలాలు

నూర్ అహ్మద్ ఎమ్.హెచ్.పి.ఎస్. రాష్ట్ర కార్యదర్శి

ఆదోని ఏప్రిల్ 29 సూర్య న్యూస్ స్వాతంత్రం వచ్చి దాదాపు 80 ఏళ్ళు కావస్తున్నా ఆదోనిలో ఎమ్మెల్యే పదవి,మున్సిపల్ చైర్మన్ పదవి అత్యధిక జనాభా గల ముస్లింలకు అందని ద్రాక్ష పండు

అయింది.కానీ ఆదోనిలో ఇంచార్జ్ చైర్మన్ పదవి అయినా సరే ఒక ముస్లింకు దక్కిందంటే అది ఏ రాజకీయ పార్టీ, ఏ నాయకుడి వల్ల కాదు కేవలం రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం వల్ల మాత్రమే అని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి తరఫున ఆదోని ప్రజలకు మనవి చేసుకుంటు న్నాము అని,అన్ని వర్గాలను అందలమెక్కించేలా రాజ్యాంగం రచించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి మరొక్కసారి ఆదోని ముస్లింల తరపున, ఆదోని ప్రజల తరఫున మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నివాళులర్పిస్తున్నాము అని అన్నారు.ఆదోని మున్సిపాలిటీ ఇంచార్జ్ చైర్మన్ యం. యం. జి. గౌస్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటు న్నాము అని అన్నారు. గత 80 సంవత్సరాలుగా ఆదోనిలో కొంతమంది ధనిక వర్గాల నాయకులు ముస్లింలను,బీసీలను మరియు దళితులను కులాలుగా, వర్గాలుగా,మతాలుగా విభజించి అణగదొక్కి రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నారు అని. కూటమి ఒప్పందం మరియు గత ప్రభుత్వాల 60/ 40/ అవినీతి, భూ కబ్జాల పాపాల వల్ల ఒక బీ.సీ. ఎమ్మెల్యే కాగలిగాడు.అదేవిధంగా అవిశ్వాసతీర్మానంతో ఖాళీ అయిన చైర్మన్ పదవి ముస్లింకు దక్కిందంటే అది కేవలం రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ దయవలనే అని తెలుస్తోంది సందర్భంగా. డీలిమిటేషన్ తో ఆదోని ప్రత్యేక నియోజకవర్గం ఏర్పడితే తప్ప ఆదోనిలో దళితులు బీసీలు మైనారిటీలకు రాజ్యాధికారం దక్కే అవకాశం కనిపించడం లేదు. ఏది ఏమైనప్పటికీ ఇన్ని రోజులకు కనీసం ఇంచార్జి చైర్మన్ పదవి అయినా ము స్లింలు దక్కడము హర్షణీయంరాబోయే రోజుల్లో ఆదోని డివిజన్లో ముస్లింలు,దళితులు,బీసీ కులస్తులు రాజ్యాధికారం సాధించాలని కోరుకుంటున్నాము అని అన్నారు.

ప్రధాని సభకు ఇన్చార్జిగా నియమితులైన జవహర్

కొవ్వూరు ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : రాజధాని అమరావతి పునఃనిర్మాణం పనులకు గాను మే 2 తారీకున ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు అని ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గ పర్యవేక్షణ బాధ్యతలను మాజీ మంత్రి మరియు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన కేఎస్ జవహర్ కి టిడిపి అధిష్టానం బాధ్యతలను సోమవారం అప్పగించింది ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ 26 జిల్లాల నుండి సుమారుగా ఐదు లక్షల ప్రజలు తరలిరానున్నరని తెలిపారు ఈ సందర్భముగా సభకు వచ్చేవారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నాను అని అన్నారు

ప్రైవేట్ స్కూల్లో చదువుకోవాలన్న పేద విద్యార్థులకు కల్పిస్తున్న

ప్రభుత్వ అవకాశం

ఆత్రేయపురం ఏప్రిల్ 29 సూర్య న్యూస్: మండలంలో ప్రయివేట్ యాజమాన్య పాఠశాలలు విద్యాహక్కు చట్టం 12.1 సి ప్రకారం ఇప్పటికే అన్ని పాఠశాలలు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నాయని మండల విద్యాశాఖాధికారులు వరప్రసాద్, పాచ్చ సాహెబ్ అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రయివేట్ పాఠశాలల్లో చదువుకోవడానికి 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 25 శాతం ఒకటవ తరగతికి

ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం జి.వో. విడుదల చేసిన విషయం తెలిసిందేనని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశాలకు 2- 5- 2025 నుండి 19- 5 2025 మధ్య లో ధరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచారన్నారు. అర్హులైన వారు ప్రాథమిక వివరాలతో http://cse.ap.gov.in వెబ్సైట్లో ధరఖాస్తులు సమర్పించాలన్నారు. జి. ఎస్.డబ్ల్యు.ఎస్.జి స్ డబ్ల్యూ ఎస్ డేటా ద్వారా అర్హులైన విద్యార్థులను మే 20 నుండి 24 వరకు నిర్ణయిస్తారని అన్నారు. లాటరీ ద్వారా మొదట విడత లాటరీ ఫలితాలు మే 29 న విడుదల చేస్తారన్నారు. సీట్లు పొందిన విద్యార్థుల ప్రవేశాల నిర్ధారణ జూన్ 8న చేస్తారన్నారు. రెండవ విడత ఫలితాలు జూన్ 11న విడుదల చేస్తారన్నారు. ప్రయివేట్ పాఠశాలలన్నీ విద్యార్థుల ప్రవేశాలు జూన్ 18 నాటికి పూర్తి చేయాలన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న మిత్రులు

మరణించిన మిత్రుల కుటుంబాలకు అండగా నిలిచిన స్నేహితులు

డోన్ ఏప్రిల్ 29 సూర్య న్యూస్ స్నేహితుడు 20 ఏళ్ల కిందట పదో తరగతి కలిసి చదువుకున్న స్నేహితులు. ఇప్పటికి వారి స్నేహం పది మందికి స్ఫూర్తి దాయకమే. వివరాల్లోకి వెళితే డోన్ మండలం, చిన్న మల్కా పురం గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ 2003-2004 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి మిత్రులైనటువంటి, ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కమలాపురం గ్రామానికి చెందిన షేక్షావలి కుటుంబానికి 25000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా పెద్ద

మల్కాపురం గ్రామానికి చెందిన తోటి మిత్రుడు బాబయ్య కొంత కాలం కిందట అనారోగ్యం తో మరణించగా అతని కుటుంబానికి 26000 రూపాయల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహం అంటే సంతోషం లో ఉన్నప్పుడు మాత్రమే కాదు ఆపదలో ఉన్నప్పుడు కూడా అండగా నిలవడమే నిజమైన స్నేహం అని, తమ స్నేహితుల కుటుంబాలకు అండగా నిలిచిన షేక్షావలి, బాబయ్య స్నేహితులను కమాలాపురం, మల్కాపూరం గ్రామ పెద్దలు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కట్టెల వెంకటేశ్వర్లు, హుసేన్ బాషా, మహేష్, కిషోర్, జనార్దన్, రాంమోహన్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మే 2న జరగబోయే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం

మహాసభను జయప్రదం చేయండి

గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్

భద్రాచలం ఏప్రిల్ 29సూర్య న్యూస్ : పట్టణంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశం ఆ సంఘం భద్రాచలం మండల అధ్యక్షులు కాట సత్యం అధ్యక్షతన నిర్వహించారు.మంగళవారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సమావేశమునకు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు(బివి ఆర్) వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. అనంతరం, ఆ సంఘం వ్యవస్థాపకులు బి.వి.ఆర్ మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య స్థాపన కోసం గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు అమోఘమని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివి రావు కొనియాడారు.. వచ్చే నెల మే 2న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి ఏరియా ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ యందు నిర్వహించనున్న గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ కు ప్రతి మండలం నుండి గ్రామీణ వైద్యులు తరలి రావాలని, సభను జయప్రదం చేయాలని, భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు అయన పిలుపునిచ్చారు.. పాల్వంచ కేంద్రంగా జరగనున్న మహాసభలో రానున్న రోజుల్లో ఆర్ఎంపీ, పి ఎం పి వ్యవస్థ ఎలా ఉండబోతుంది...ఎలా ఉండాలి గ్రామీణ వైద్యుల వృత్తి భద్రత కోసం ఏమి చేయాలి. ఏం చేస్తే ప్రభుత్వాలు ఆర్ఎంపీ వ్యవస్థకు గుర్తింపు కల్పిస్తాయి, ఆర్ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే మనం ఏం చేయాలి..అనే ప లు తీర్మానాలతో ఈ మహాసభ కొనసాగుతుంది.ఇట్టి మహాసభకు ఆ సంఘం



రాష్ట్ర నాయకులు, పెద్దలు, ప్రముఖులు, ప్రసంగిస్తారని తెలిపారు.గత 35 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుల కు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘ%శ% ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్ఎంపీల,పీఎంపీల ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా , ప్రభుత్వ %ఎం స్రశీ అశీ%,428 ద్వారా ఆర్ఎంపి పి ఎంపీలకు పారామెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగులు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.తర్వాత ప్రభుత్వాలు మమల్ని పట్టించుకోలేదని అరబిపి ఎంపీలకు ప్రభుత్వాలు గుర్తింపు ఇచ్చే అంతవరకు మా పోరాటం ఆగదని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి రాత్రి పగలనకా వైద్య సేవలు అందిస్తు సమాజ ఆరోగ్య స్థాపన కోసం కృషి చేస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వాలు గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు..యే ప్రభుత్వము అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వల దృష్టికి గ్రామీణ వైద్యుల ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకువెళ్తున్నామని,గత 35 సంవత్సరాలుగా ఆర్ ఎం పి, పి ఎంపీ లను ప్రభుత్వాలు గుర్తించాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో ఇప్పటివరకు ప్రభుత్వాలు గుర్తింపు కల్పించాలని కోరుతున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలని, నిలిసిపోయిన పారా మెడికల్ ట్రైనింగ్ కేంద్రాలు తిరిగి ప్రారంభించాలని, పా రా మెడికల్ బోర్డు ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసిన ఆర్ఎంపి,,పీ ఎంపీలకు వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఎన్,ఎం సి,టీఎంసీ అధికారులు ఆర్ ఎం పీ, పి ఎంపీల పై దాడులు నిర్వహించకుండ ప్రభుత్వం సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభకు సంబంధించిన బ్రోచర్లను వస్తున్నా అవస్థాపకులు బివిఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, సత్యం కాట, ప్రధాన కార్యదర్శి ఆర్, వెంకటేశ్వర్లు (వెంకట్) రమేష్, కే రమేష్, మేరీ, మోహన్ రావు, ఏ, మధు,మధుమోహన్, కే, మోహన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి

మెరుగైన చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు ఏప్రిల్ 29సూర్య న్యూస్ : నగరంలో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మున్సిపల్

అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు నగరం లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా పారిశుధ్యానికి సంబంధించి గతంలో చెత్త సేకరణ విధానం అమలు చేస్తున్న ఏజెన్సీ ముందుకు రాలేదని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కి వివరించగా, నగరంలో చెత్త సేకరణకు ప్రత్యామ్నాయ విధానాన్ని అమలు చేసేలా ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు చేయాలని కోరుతామన్నారు.. దీంతో పాటు గతంలో చెత్త సేకరణ చేసే 91 మంది ఆటో డ్రైవర్లకు లోన్ ద్వారా ఆటో లు ఇప్పించే విధంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. తద్వారా వారికి ఉపాధి అవకాశం కల్పించడం తో పాటు నగరంలో పారిశుధ్యం కూడా మెరుగవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 15 వ తేదీ నాటికి అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లలో నీరు సమృద్ధిగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, కాబట్టి నగరంలో నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. అదే విధంగా మరమ్మతులు అవసరమైన హ్యాండ్ బోర్ వెల్స్ కు వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. నగరంలో త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం సక్రమంగా అమలు చేస్తేనే మంచి పేరు వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఫండ్స్, నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమం, స్మార్ట్ సిటీ కార్పొరేషన్, ఐఐఐటి డిఎమ్, అమృత్ పథకాల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.దోమల నియంత్రణ చర్యల్లో భాగంగా డ్రోన్ ల ద్వారా హంద్రీ నదిలో తదితర ప్రదేశాల్లో మలేరియా ఆయిల్ స్ప్రే చేయించడం వంటి చర్యలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎన్ని కిలోమీటర్లు చేశారు? ఎంత ఖర్చు పెట్టారు అనే వివరాలు కూడా డాక్యుమెంటేషన్ రూపంలో సిద్ధం చేయాలన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి వివిధ విభాగాల అధికారులపై వ్యతిరేక వార్తలు వస్తున్నాయని, జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు..సిబ్బందితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అధికారులు సక్రమంగా పని చేసేలా చూడాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను గురించి వివరించారు.సమావేశంలో కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఎంహెచ్ఓ విశ్వేశ్వర రెడ్డి, సిటీ ప్లానర్, ఏఈ లు , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా,

మంచి ప్రవర్తన తో మెలగాలి

పింఛన్ పంపిణీ లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

పింఛన్ పంపిణీ అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు ఏప్రిల్ 29సూర్య న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా, మంచి ప్రవర్తన తో మెలగాలని, పింఛన్ పంపిణీ లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పింఛన్ పంపిణీ అధికారులను హెచ్చరించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పెన్షన్ పంపిణీ పై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పెన్షన్ పంపిణీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ అందించిన అధికారి ప్రవర్తన ఎలా ఉంది, మీరు పింఛన్ తీసుకునేటప్పుడు ఏదైనా అవినీతిని గమనించారా అని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయించడం జరిగిందని, ఇందులో గత 3,4 నెలల్లో ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన

పెన్షన్ పంపిణీ అధికారులను సమావేశానికి పిలిచామని తెలిపారు.. 4000 మంది పెన్షన్ పంపిణీ అధికారులకు గాను 32 మందిపై మూడు సార్లు కంటే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.. ఇకపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని, పెన్షన్ పంపిణీ చేసే అధికారులు జాగ్రత్తగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల కోసం మనం పని చేస్తున్నామని, ప్రజలు ఇచ్చే డబ్బుతోనే మనకు ప్రభుత్వం వేతనాలు ఇస్తుందని, కాబట్టి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ హితవు పలికారు. పెన్షన్ లబ్ధిదారులతో మర్యాదగా మాట్లాడాలని, మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఐదు మంది సిబ్బంది మీద అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయని, ప్రభుత్వం పేదలకు నెలకు 4000 రూపాయలు ఇస్తే అందులో నుంచి డబ్బు తీసుకోవడం చాలా ఘోరమైన పని అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ ఐదుగురి మీద విచారణ చేయాలని, డిఆర్ డి ఎ పిడి ని ఆదేశిస్తూ, అవినీతికి పాల్పడినట్లు రుజువైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఫిర్యాదులు ఎందుకు వచ్చాయని పెన్షన్ పంపిణీ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు.. కొన్ని సమస్యల గురించి వారు వివరించగా, పెన్షన్ పంపిణీ సమయంలో మీకు వస్తున్న ఇబ్బందులను ఎంపీడీవోలకు వ్రాతపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా గ్రామాల్లో ఆయా ప్రదేశాలకు టైమ్ స్లాట్ కేటాయించి, వారికి ముందే సమాచారం ఇచ్చి ఆ సమయానికి అక్కడికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్, వ్యవసాయ పనులకు వెళ్లే శ్రామికులకు ముందుగానే పెన్షన్ ఇచ్చే సమయాన్ని వారికి తెలియజేసి, వారికి పెన్షన్ పంపిణీ చేయాలని సూచించారు.అంతకుముందు జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ రమణారెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2 లక్షల 38 వేల పెన్షన్లను ప్రతినెల పంపిణీ చేస్తున్నామని, ఇందులో ఎటువంటి అవినీతికి అవకాశం లేకుండా పంపిణీ చేయాలని, ప్రజల మనసు గెలుచుకునే విధంగా పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.సమావేశంలో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, జెడ్పిసిఈఓ నాసర రెడ్డి, ఫిర్యాదులు వచ్చిన పెన్షన్ పంపిణీ అధికారులు పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తున్న సూపర్వైజర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్

సిపిఓ, స్కూల్ యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

రైల్వే కోడూరు ఏప్రిల్ 29 సూర్య న్యూస్: ఏపీఎండిసి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పబ్లిక్ స్కూల్లో మహిళలను వేధిస్తున్న సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగంపేట ఏపీఎండిసీ పబ్లిక్ స్కూల్ లో నాన్ టీచింగ్ సిబ్బంది గా హౌస్ కీపింగ్, స్కావెంజర్స్, కేర్ టేకర్ గా, పనిచేస్తున్న మహిళలను సూపర్వైజర్ పని చేస్తున్న జమాల్ అను వ్యక్తి వేధింపులకు గురి చేస్తున్నారని మహిళా సిబ్బంది త్ వాపోయారు. మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న సూపర్వైజర్ ను తక్షణమే విధుల నుండి తొలగించి వేధింపుల కేసు నమోదు చేయాలని స్కూల్ గేట్ బయట సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. అతని ఆగడలు, వికృత చేష్టలు పైన గతంలో అనేకసార్లు కాంట్రాక్టర్ మహేష్,హెచ్ఎం రేవతి , ఏపీఎండీసీ సిపిఓ సుదర్శన్ రెడ్డి కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 02 వ తేదీన హెచ్ఎం ద్వారా ఏపీఎండీసీ ఎండి కి ఫిర్యాదు కూడా చేశామనితెలిపారు.నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి కూడా చైర్మన్, రూపానంద రెడ్డి , శాసనసభ్యులు, విప్ అరవ శ్రీధర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ముక్కా రూపానంద రెడ్డి స్కూల్ కాంట్రాక్టర్ మహేష్ కి ఫోన్ చేసి సూపర్వైజర్ జమాల్ ని పక్కన పెట్టమని ఆదేశించగా ఒక్క నెల మాత్రం పక్కన పెట్టి తిరిగి బాధ్యతలు అప్పజెప్పడం తో

అతను మహిళలపై మరింత కక్ష పెంచుకొని తిరిగిరెట్టింపు వేధింపులకుగురిచేస్తున్నారన్నారు. ఓ మహిళా కేర్ టేకర్ శనివారం మధ్యాహ్నం గార్డెన్లో పనులు చేస్తుంటే ఫోటోలు తీయగా ఆమె ఎందుకు ఫోటోలు తీస్తున్నావ్ అని అడిగితే మీ ఇంట్లో తీసానా అంటూ బెదిరిస్తూ దాడికి యత్నం చేయగా ఆత్మ రక్షణ కోసం పక్కకు తోయడం జరిగింది.అక్కడ పనిచేస్తున్న మరో నలుగురు మహిళ కార్మికులు వారించగా వారిని కూడా నానా బూతులు తిట్టారని వాపోయారు. ఆ సూపర్వైజర్ తీరు ఎలా ఉంటుందంటే పనులు చెప్పడానికి విజిలెయ్యడం, కనుసైగలు చేయడం, మహిళలు బాత్రూం లో ఉంటే డోర్లు తట్టడం, డబల్ మీనింగ్ పచ్చేలా మాట్లాడడం, తన మాట వినకుంటే వింటే ఇబ్బందులు తప్పు అంటూ బెదిరిస్తున్నారని తెలిపారు . ఈ విషయం హెచ్ఎం రేవతి కి ఫిర్యాదు చేయగా ఎటువంటి చర్యక తీసుకోకపోగా పై అధికారుల్ని ప్రశ్నిస్తావా అని ఆ మహిళని రేపటినుండి డ్యూటీకి రావద్దని ఆదేశించిందని ఆరోపణలు చేశారు . ఈ విషయం కార్మికుల యూనియన్ నాయకులు కాంట్రాకర్ మహేష్ ని నిలదీయగా స్పందించకుండా వెళ్లిపోయారని తెలిపారు . మంగళవారం నాడు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా కారణం చెప్పకుండా బాధితురాలుని విధులకు రావద్దని చెప్పడంతో తోటి మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసి విధులు బహిష్కరించారు. దీనిపైసిపిఓ సుదర్శన్ రెడ్డికి ఫిర్యాదు చేయగా విచారిస్తామన్నారు. మహిళల రక్షణకు లైంగిక వేధింపుల నిరోధన కమిటీ అమలు చేయాలన్న కలెక్టర్ ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.అనంతరం ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎస్సై విచారించి విచారించి కేసు నమోదు చేస్తామ ని తెలిపారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య, బాధితులు, కే .లక్ష్మి, బి సురేఖ, పి. లక్ష్మీ ప్రసన్న, కే జయలక్ష్మి, బి హేమలత, ఈ సౌజన్య, టి రాజామణి, టి లింగమ్మ, ఎం సుగుణ, కే మేరీ, జె వరలక్ష్మి, ఎస్ రాధా ,ఎల్ మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ కేశవ స్వామి నిత్య అన్నదానానికి

భక్తులు విరాళం

అత్రేయపురం ఏప్రిల్ 29 సూర్య న్యూస్: ర్యాలీ శ్రీ జగన్మోహన్ నిత్య స్వామికి భక్తులు విరాళం అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం వెనకాల స్త్రీ రూపం కలిగి నిత్యం కాల మధ్య నుండి నీరు ప్రవహిస్తూ భక్తులకు ఆశ్చర్యాన్ని స్వయంభు ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి మంగళవారం భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకున్నారు. ఈ స్వామి వారిని ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణాలు చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం, ఆలయ అధికారులు నిత్య అన్నదానం దర్శనానికి వచ్చిన భక్తులకు నిర్వహిస్తున్నారు. అలాగే స్వామివారిని దర్శించుకున్న భక్తులు విరాళాలు అందించి నిత్య అన్నదానానికి సహకరిస్తూ వారి భక్తుని చాటుకుంటున్నారు. ఇదే తరహాలో కడియం మండలం,జేగురుపాడు చెందిన కుమారి ఆత్మకూరి జయసూర్య పద్మ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని అన్నదాన పథకమునకు రూ.20,001 లు విరాళంగా అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ ఈఓ భాగవతుల వెంకటరమణమూర్తి అర్చక స్వాములతో ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

వైయస్సార్సీపి బలోపేతానికి కృషి చేస్తా...

మండల కమిటీ బూత్ వింగ్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి

చెవిరెడ్డికి అభినందనలు తెలిపిన పార్టీ కార్యకర్తలు

చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 29 సూర్యన్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎర్రావారిపాలెం మండల కమిటీ బూత్ వింగ్

అధ్యక్షుడు ఇరగంరెడ్డి ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో బూత్ వింగ్ అధ్యక్షుడు ఇరగంరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డిలు తనపై ఎంతో నమ్మకంతో ఎర్రావారి పాలెం మండలం బూత్ వింగ్ అధ్యక్షుడుగా ఎంపిక చేసినందుకు వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. చెవిరెడ్డి తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్షేత్రస్థాయి నుంచి మండల స్థాయి వరకు కార్యకర్తలతో పార్టీ క్యాడర్ ను పటిష్టం చేసి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని తెలిపారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో యువత రాజకీయ చైతన్యవంతంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వైస్సార్సీపీ అందుకోసం పదవులతో సముచిత స్థానాన్ని కల్పిస్తున్నదని అన్నారు. రానున్న ఎన్నికలలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పోరాడాలని పిలుపునిచ్చారు.ఎర్ర వారి పాలెం మండలం బూత్ వింగ్ అధ్యక్షుడిగా ఇరగం రెడ్డి ప్రవీణ్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేలా పలువురు కార్యకర్తలు తమ అభినందనలతో హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్మీడియట్ లో 990 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన చందన ప్రియకు

అభినందనలు తెలిపిన టీడీపీ నాయకులు

హిందూపురం ఏప్రిల్ 29సూర్య న్యూస్ స్థానిక పట్టణం లో ని సూగురు టీడీపీ నాయకులు సిద్దప్ప కుమార్తె చందన ప్రియ ఎల్.ఆర్.జి. కాలేజ్ లో ఇంటర్మీడియట్ లొ 1000 మార్కులకు గాను 990 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ స్ఫూర్తితో టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు రూ.10000/- లు నగదు బహుమానం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర చేతుల మీదుగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బీవనహళ్లి ఆనంద్, కౌన్సిలర్ సతీష్ కుమార్, టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు శివశంకర్, కిరికెర మాజీ సర్పంచ్ రాము, టీడీపీ నాయకులు ప్రెస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో...

గర్భిణీ స్త్రీలకు,రోగులకు మజ్జిగ పంపిణీ

ప్రత్తిపాడు ఏప్రిల్ 29 సూర్య న్యూస్: మానవతా దృక్పథంతో వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి మంగళవారం వైద్యం నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు,రోగులకు దాహార్తిని తీర్చేందుకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో

నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ సౌమ్య మైఖేల్ ప్రారంభించి మీడియాతో మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండలు ఎక్కువగా ఉండడంతో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు,రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు.మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా దాతలు సహకరిస్తే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మద్దాల అంజి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నూతన పాఠ్యపుస్తకాలు మరియు

నోటు పుస్తకాలు నాణ్యత పరిశీలన

జగ్గంపేట ఏప్రిల్ 29సూర్య న్యూస్: 2025 ది 2026 విద్యా సంవత్సరంలో జగ్గంపేట మండలం నందు ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించు చున్న విద్యార్థులకు అందచేయు నోట్ పుస్తకాలు పాఠ్య పుస్తకములు బ్యాగ్స్ యూనిఫామ్స్ షూస్ బెల్ట్స్ తదితర సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ ను ఈరోజు జిల్లా ఇంచార్జ్ సిహెచ్ భాస్కరరావు మరియు జిల్లా సీఎంఓ చామంతి నాగేశ్వరావు సందర్శించినూతన పాఠ్యపుస్తకాలు %ఽ% నోటు పుస్తకాల నాణ్యత మరియు భద్రతా ఏర్పాట్లు పరిశీలించిరిఅనంతరం మండల విద్యాశాఖ అధికార్లు మరియు మండల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.పాఠశాల తెరిచిన మొదటి రోజునే విద్యార్థులందరికీ సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించిరిఈ విద్యా సంవత్సరం జగ్గంపేట మండలం సంబంధించి 5842 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ కిట్లను అందజేయనున్నారు.

హత్య కేసులో నలుగురు ముద్దాయిల అరెస్టు

కాకినాడ బ్యూరో ఏప్రిల్ 29సూర్య న్యూస్ కాకినాడ సినిమా రోడ్డు స్టేట్ బ్యాంకు చెందిన మీసాల గౌతం అనే యువకుని హత్య చేసిన సంఘటనలో నలుగురు ముద్దాయిలను కాకినాడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్ మంగళవారం తన కార్యాలయంలో ఈ కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మనీష్ దేవరాజ్ పాటిల్ మాట్లాడుతూ 28 ఏళ్ల మీసాల గౌతమ్ నెల రోజుల నుంచి తను ప్రేమించిన అమ్మాయి ఇంటి వద్ద రేచర్ల పేటలో ఉంటూ అక్కడ నుంచి తన ఆటోలో రొయ్యల కంపెనీలో పని చేసే వారిని ప్రతిరోజు విధులకు తీసుకెళ్లి తీసుకు వస్తుంటారన్నారు. శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో గౌతం తన ఆటో దగ్గరికి వెళ్తుండగా ప్రకాష్ కిళ్లీ కొట్టు దగ్గరకు వెళ్లేసరికి అతని స్నేహితులైన యాదాల దుర్గాప్రసాద్, యాదాల నవీన్ కుమార్, మహమ్మద్ సందాని, షేక్ ఇమ్రాన్లు గౌతమ్ను ఆపి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని అడిగితే గౌతం తన వద్ద డబ్బులు లేవని

చెప్పారన్నారు. దీంతో వారు గౌతమ్ తో గొడవపడి అతనిని చంపాలనే ఉద్దేశంతో ఆ నలుగురు పక్కనే ఉన్న కాంక్రీట్ సిమెంట్ రాళ్లతో గౌతమ్ తల పైన ముఖం పైన బలంగా కొట్టగా గౌతమ్ రక్తపు గాయాలతో అక్కడే పడిపోయారని చెప్పారు. గౌతం ప్రేమించిన అమ్మాయి ఆమె తల్లి వచ్చి వెంటనే చికిత్స నిమిత్తం ఆటోలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా గౌతం చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం సమయంలో చనిపోయారన్నారు. ఈ విషయంపై మృతుడు చెల్లెలు దేవు గాయత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకినాడ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ సందర్భంగా ఈ నలుగురు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలించగా మంగళవారం మధ్యాహ్నం సమయంలో కాకినాడ సామర్లకోట రోడ్డులో గల కోటిపల్లి రైల్వే బ్రిడ్జి దగ్గర్లో వీరు ఉన్నారని సమాచారం వచ్చిందన్నారు. దాంతో యాదాల దుర్గాప్రసాద్, యాదాల నవీన్ కుమార్, మహమ్మద్ సందాని, షేక్ ఇమ్రాన్లను అరెస్టు చేసామని చెప్పారు. వీరు అంతా స్నేహితులని కేవలం మద్యం డబ్బుల కోసమే గౌతమ్ ను చంపారని కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. ఈ సమావేశంలో టూటౌన్ సీఐ ఎం అప్పలనాయుడు, ఎస్సై వి కిషోర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

రాజా రవి వర్మ... విగ్రహం ఆవిష్కరణ

కాకినాడ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

కాకినాడ బ్యూరో ఏప్రిల్ 29 సూర్య న్యూస్ వాల్మీకి రామాయణాన్ని రచిస్తే ఆ రామాయణాన్ని చిత్ర రూపంలో చూపిన వ్యక్తి భారతదేశ గర్వించదగ్గ చిత్రకారుడు రాజా

రవి వర్మ ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా ఎన్నో వైవిధ్యమైన చిత్రాలను భారతదేశ చరిత్రలో ఆణిముత్యాలుగా మలిచిన ప్రముఖ చిత్రకారుడు రాజా రవి వర్మ 177 వ జయంతి పురస్కరించుకొని విగ్రహావిష్కరణ కార్యక్రమంకాకినాడ సిటీ ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా భారతదేశం చరిత్రలో గర్వించదగ్గ చిత్రకారుడు రాజా రవి వర్మ జన్మదిన సందర్భంగా కాకినాడ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు రాజా రవివర్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి చిత్రకళ పితామహుడు రాజా రవి వర్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ టెక్నాలజీ లేని రోజుల్లో మనిషి ప్రతి రూపాన్ని సజీవంగా చూపించిన మహనీయుడు రాజా రవి వర్మ అని అటువంటి మహనీయుని స్మరించుకునేలా చేసిన సోదర ఆర్టిస్టులు అందరినీ అభినందిస్తున్నానని అదేవిధంగా ఈ ఫ్లెక్సీలు అవి వచ్చిన తర్వాత మీ ఉపాధి దెబ్బ తినడం వాస్తవమే కానీ మీరు పోటీ ప్రపంచానికి అనుగుణంగా మారాలని మీకు కావాల్సిన మౌలిక వసతులు మీ యూనియన్ ద్వారా నాకు విన్నవిస్తే నేను పరిష్కరించే విధంగా చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఉలిశెట్టి విజయభాస్కర్, స్వరూప్, అధ్యక్షులు తాతపూడి మాధవ్ మాట్లాడుతూ మేము తలపెట్టిన ఈ కార్యక్రమానికి మా కళాకారుల కుటుంబంలో నుండి వచ్చిన ఆణిముత్యం అయిన కళాకారుల కోసం పరితపించే వ్యక్తి మేమంతా గర్వించదగ్గ విధంగా ఉన్నత స్థాయిలో ఉన్న కాకినాడ సిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం చాలా విజయవంతం అయిందని వారికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొండబాబు కి మా ఆహ్వానం నుంచి దేశ నలుమూలల నుండి విచ్చేసిన కళాకారులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సొవ్వేటి భాస్కర్, నయమతుల్లా, గంటి నరేష్, మల్లేపల్లి రమణ, పోలవరపు రాజు, గంగాధర్, లోకేష్, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వాలంబనకు... తోడ్పాటు అందించండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించి వారి ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మెప్మా, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 2025-26 ఆర్థిక సంవత్సర మహిళల వ్యవస్థాపకత కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెప్మా పిడి నాగశివలీల, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటునిచ్చి ప్రోత్సహించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా చేయూత నిస్తోందన్నారు. జిల్లాలో హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, ఫుడ్ సర్వీసెస్, రెంటల్ షాప్స్, సర్వీస్ సెక్టార్ క్రింద 334 యూనిట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఇందులో జిల్లా కేటాయించిన 1747 యూనిట్ల నెలకొల్పనకు మెప్మా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళల ఉత్పత్తులను ఎప్పటికప్పుడు ఓఎన్డిసి సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. నంద్యాల జిల్లా అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉండే విధంగా ఉత్పత్తులను తయారు చేసేలా మహిళలను ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా అన్ని మున్సిపల్ ఏరియాల్లో మున్సిపల్, మెప్మా సహకారంతో కలంకారీ క్లాత్ తెప్పించి మహిళలకు నైటీలు, పెట్టికోట్స్ శిక్షణ ఇవ్వడం ద్వారా ఎక్కువ శాతం మహిళలకు ఉపాధి పొందే అవకాశాలు ఉంటాయన్నారు. మెప్మా, తృప్తి క్యాంటీన్ వారి సహకారంతో త్వరలో తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో కలెక్టరేట్, అన్ని మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.అనంతరం ఓఎన్డిసి సైట్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు విక్రయించే 961 ఉత్పత్తులను కలెక్టర్ ఆన్లైన్ లో పరిశీలించారు.

తిరుపతిలో ఇక రూమ్ కోసం టెన్షన్ లేదు

తిరుపతి ఏప్రిల్ 29సూర్య న్యూస్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు బస చేయడానికి గదులు దొరకడం లేదు ఇబ్బందులు పడుతుంటారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తుల కోసం ఒక ముఖ్యమైన సూచన చేసింది.గదుల కోసం ఎలా ప్రయత్నించాలో వివరిస్తూ ఒక వీడియోను కూడా విడుదల చేసింది. ఇకపై తిరుమలలో గదుల కోసం వెతుకులాట ఆపండి.. తిరుమల బస్టాండ్ దగ్గర ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ (%జ=ా%)కు నేరుగా వెళ్లండి. అక్కడ మీ ఒరిజినల్ గుర్తింపు కార్డు (%×ణ ఎుతీ∩%) చూపించి రిజిస్ట్రేషన్ చేసుకోండి. మీరు రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే మీ మొబైల్ నెంబర్కు గది కేటాయింపు వివరాలతో ఒక %ూమీ% వస్తుంది.ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే, "తొలుత వచ్చిన వారికి ప్రాధాన్యం" అనే సూత్రం ఇక్కడ వర్తిస్తుంది. అంటే, ముందుగా %జ=ా% కార్యాలయానికి చేరుకున్న భక్తులకు గదులు కేటాయించబడతాయి.ఈ కార్యాలయం ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు భక్తుల కోసం అందుబాటులో ఉంటుంది. కాబట్టి, తదుపరిసారి మీరు తిరుమల వెళ్లినప్పుడు, గదుల కోసం ఇబ్బంది పడకుండా నేరుగా %జ=ా% కార్యాలయానికి వెళ్లి, మీ బసను సులభంగా ఏర్పాటు చేసుకోవచ్చు.టీటీడీ అందిస్తున్న ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి.

సైబర్ నేరాలతో జరభద్రం

సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా మితిమీరిన సైబర్ నేరాలు...ప్రభుత్వ పథకాల(ఉదా:-పిఎం కిసాన్)అవగాహన పేరుతోనూ సైబర్ నేరాలు

పోలీసులు ప్రభుత్వం అవగాహన కల్పిస్తున్న ప్రజల్లో మాత్రం అవగాహన లేమి...ప్రజలు అప్రమత్తంగా లేకుంటే అంతే మరి

హొళగుంద ఏప్రిల్ 29 సూర్య న్యూస్: సైబర్ నేరాలకు కాదేది అనర్హం అన్న రీతిలో సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ పథకాల అవగాహన పేరుతోను ప్రజలకు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా కుచ్చుటోపి వేస్తున్నారు. దీంతో సైబర్ నేరగాళ్లను పట్టుకోవడం చాలా కష్టంగా మారింది.చివరకు పోలీసులు కూడా ఈ నేరగాళ్లను పట్టుకోవాలంటే దేశ విదేశాలకు వెళ్లలేక వ్యయప్రయాసాలకు గుర వుతూ కేసుల్లో పురోగతిని సాధించలేకపోతున్నారు. బాధితులు తమ అకౌంట్ల నుంచి సొమ్ము జారిపోయాక లబోదిబోమంటూ పోలీస్ ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అవి కేవలం ఎఫ్ఐఆర్లకు మాత్రమే పరిమితమవుతున్నాయి. నగదు రికవరీలో ఆశించిన స్థాయిలో పురోగతిలేదు కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటికి ఎంతోమంది సైబర్ మోసగాళ్ల వలలో పడి నష్టపోయారు. సైబర్ క్రైం పై పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నప్పటికీ అవన్నీ పెడచెవినపెట్టి డబ్బుకు ఆశపడి సైబర్ గాళ్ల ఉచ్చులో ప్రజలు ఇరుక్కుంటున్న ఘటనలు రోజు రోజుకు వెలుగుచూస్తూనే ఉన్నాయి.జిల్లాలో ఈ నేరాలు పెరిగిపోతున్నాయి.2023 పోల్చుకుంటే 2004లో ఆ కేసుల సుఖ్య 100శాతం పెరిగింది. 2023లోని ఈకేసులకు 2024 సైబర్ క్రైం సంఘటనలు జరగ్గా 2024లో ఈ కేసులు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు.



రూ.కోట్లలో నగదు పోగొట్టుకున్న ప్పటికీ ఇంతవరకు వాటిలో 10శాతం కూడా రికవరీ కాలేదు. యువత, విద్యార్థులు, నిరుద్యోగులు ,ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ వైద్యులు, ఇంటివద్ద పనిచేసే ప్రైవేట్ సంస్థల ఉద్యోగుల నుంచి సైబర్ నేరగాళ్ళ వివిధ రూపాల్లో రూ.లక్షలు దోచేస్తున్నారు. నకిలీ వేలిముద్రలు, సెల్ఫోన్ నంబర్లు, ఓటీపీ, మాయమాటలతో బోల్తా కొట్టిస్తున్నారు. సైబర్నేరాల కేసులు పెరిగిపోతుండటంతో వాటిపై పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్న ప్పటికీ వాస్తవాలను గ్రహించకుండా విద్యావంతులు, నిరుద్యోగులు , ప్రైవేటు ఉద్యోగులు డబ్బు ఆశకు గురై, ఉన్న డబ్బును పోగొట్టుకొని లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు.

హనీ ట్రాప్ తోనూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు... సైబర్ కేటుగాళ్లు మరో అడుగు ముందుకేసి అందమైన యువతులను అడ్డు పెట్టుకుంటున్నారు. స్వీట్ వాయిస్తో కాల్స్ చేసే యువతుల ద్వారా హనీట్రాప్ మొదలవుతుంది. ఈ నేపద్యంలో ఇటీవల జిల్లాలో ఎంతోమంది గ్రామీణ యువకులు ఫేస్బుక్ ఫ్రెండ్స్ రిక్వెస్ట్ అంటూ మోసపోయారు. ఆ తర్వాత వారి నుండి అందిన కాటికి దోచుకుంటూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. మోసపోయిన బాధితులు మాత్రం లబోదిబోమంటూ పోలీసులు చుట్టూ తిరిగిన ఫలితం ఏమీ లేకుండా పోతుంది.

సైబర్ కేసుల నిర్వహణ లోనూ ఇబ్బంది పడుతున్న బాధితులు... సైబర్ నేరగాళ్ల బారిన పడిన ఎంతోమంది బాధితులు తీరా తమ మోసపోయామని పోలీసుల చుట్టూ కేసుల కోసం తిరుగుతే పోలీసులు సైబర్ కేసు కట్టాలంటే ముందుగా వారు టోల్ ఫ్రీ నంబరు ద్వారా కేసు నమోదు చేయాల్సి ఉంటుందని ఆటోల్ ఫ్రీ నెంబర్ మాత్రం కేసు నమోదు కోసం ఫోన్ చేస్తే వారు చెప్పే వివరాలన్నీ నమోదు చేయటం ఎంతో కష్టతరంగా ఉందని దీంతో నష్టపోయిన బాధితులు ఇట్టే మొహం తిప్పేసుకుంటూ వెను తిరుగుతున్నారు. ఇప్పటికైనా సైబర్ నేరగాళ్ల కేటుగాళ్లపై అటు పోలీసులు ఇటు ప్రభుత్వము ఎన్ని అవగాహనలు కల్పించిన మార్పు రావాల్సింది కేవలం ప్రజల్లో మాత్రమే కాబట్టి ప్రజలు ముందుగా అప్రమత్తంగా ఉండి ఇలాంటి నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు ప్రభుత్వాలు ప్రజలను కోరుతున్నాయి.

26 మంది భారతీయుల చంపి మోడీజీ శ్వాస ఆపేస్తామన్న పాకిస్తానీయాలను వెనకేసుకు రావడం దుశ్చర్య

రైల్వే కోడూరు ఏప్రిల్ 29 సూర్య న్యూస్: 26 మంది భారతీయులను పాకిస్తాన్ తీవ్రవాదులు హతమార్చి ప్రధాన నరేంద్ర మోడీని హతమార్స్తామని బహిరంగంగా



ప్రకటన చేసినటువంటి పాకిస్తాన్ కుక్కలను కాంగ్రెస్ నేతలు వెనకేసుకు రావడం దుశ్చర్యగా భావిస్తున్నామని బిజెపి నేత ప్రశాంత్ రెడ్డి మీడియా ప్రకటన ద్వారా తెలిపారు ఆర్మీని పటిష్టం చేసి భారత్ అంబులపదలో బలమైన జట్టు విమానాలను చేర్చిన ఘనత ముందు జాగ్రత్తతో వ్యవహరించే నాయకత్వం భారత్ ప్రధాని మోడీజీ సొంతం అన్నారు పాకిస్తాన్ కి అనుకూలంగా మాట్లాడే కాంగ్రెస్ ఇతర నేతలంతా ఆత్మ విమర్శ చేసుకొని మాట్లాడితే సభముగా ఉంటుందన్నారు పాకిస్తాన్ చర్యలను తిప్పి కొట్టాలంటూ యావత్ భారతీయులు కోరుకుంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కొంతమంది నేతలు ఇలా వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు.

వర్షం నీరుకు రహదారులపై మురుగు

జగ్గంపేట ఏప్రిల్ 29 సూర్య న్యూస్: జగ్గంపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి నీరు వేరులై పారుతున్నడంతో పాటు మురుగు కాలవలు ముంచెత్తడంతో

మురుగునీరు స్థానిక రహదారులపై ప్రవహించడం తో వాహనదారులు బాటసారిలు నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు దీనికి కారణం ఏమనగా మురుగు కాలవలను డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచక పోవడంతో గత ప్రభుత్వం హయాంలో ఈ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా అస్తవస్తం చేయడంతో నేటి ప్రభుత్వ కాలంలో వీటిని మెరుగుపరిచేందుకు ప్రణాళిక తయారు చేసినప్పటికీ అది అసలైన రాకపోవడంతో నేడు ఒక మెస్తారు నుంచి భారీ వర్షం పడినప్పటికీ గ్రామంలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారాయి దీనిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు కనీసం మౌలిక వసతుల్లో భాగంగా డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపరచకపోవడంతోనే ఈ విధమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ అధీనంలో వ్యక్తి అరెస్టు

పిడిలేని గొడ్డలి, బారిస స్వాధీనం-మరో ఇద్దరి కోసం గాలింపు

చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 28 సూర్య న్యూస్ : బాకరపేట ప్రాంతంలో నిషేధిత అడవుల్లోకి ప్రవేశిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి పిడిలేని ఇనుప గొడ్డలి, బారిస లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ వై విశ్వనాథ్ టీమ్ భాకరాపేట చామల సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారు. తిరుపతి-పీలేరు రోడ్డు ఉత్తరం వైపున నిషేధిత అటవీ ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు వెళుతూ కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు అడవుల్లోకి పారిపోయారు.

అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతని వద్ద నుంచి పిడిలేని గొడ్డలి, బారిస స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వీరభిమాని ఇంటికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

చిన్నారికి రుద్రాన్స్ గా నామకరణం చేసిన ఎంపీ బైరెడ్డి శబరి

నంద్యాల ఏప్రిల్ 29సూర్య న్యూస్ : అనుచరులకు, అభిమానులకు నేనున్నా అనే భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తన వీరభిమాని కోసం ప్రభుత్వం కార్యక్రమాలు ముగించుకొని ఆ యువకుడి ఇంటికి వెళ్లి ఆ ఊరంతా సంబురాల్లోకి తీసుకెళ్లారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం మిట్టకంధాల గ్రామంలో లింగాల కిరణ్ అను యువకుడు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి వీరభిమాని, తనకు కుమారుడు పుట్టాడని మీరే పేరు పెట్టాలని అంతవరకు

నామకరణం చేయనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి కిరణ్ చెప్పారు. దీంతో మంగళవారం కొత్తపల్లి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ముగించుకొని అభిమాని కోరిక మేరకు సాయంత్రం మిట్టకంధాలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేరుకోగానే ఊరంతా కలిసివచ్చి గ్రామ పొలిమేరలోనే మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో తరలివచ్చి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. కిరణ్ ఇంటికి ఎంపీ శబరి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరించి నామకరణ వేడుకలు ఎంపీ చేతుల మీదుగా నిర్వహించి కిరణ్ కుమారుడు కు ఎంపీ బైరెడ్డి శబరి రుద్రాన్స్ గా నామకరణం చేసి అందరిని ఆనందింపజేశారు.

సాటిలైట్ సిటీ, హుకుంపేట గ్రామాల మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తా

అభ్యున్నతికి తోడ్పడతా మహిళా సంక్షేమమే ధ్యేయంగా కూటమి: ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం ఏప్రిల్ 29సూర్య న్యూస్: మహిళలకు స్వయం ఉపాధి కల్పించి వారి అభ్యున్నతికి తోడ్పడుతూ, మహిళా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు సాటిలైట్ సిటీ, హుకుంపేట గ్రామాలలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటలో భాగంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (టైలరింగ్) కుట్టు మిషన్ కేంద్రాలను ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి చేకూర్చే అనేక పథకాలను నిర్వీర్యం చేసిందని, మహిళలకు అందించే కుట్టు మిషన్లు అనేక రకాల పరికరాలు గోడౌన్లకి పరిమితం చేసి ప్రజలకు అందించకుండా పరికరాలను నాశనం చేశారని అన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారి సంరక్షణ ధ్యేయంగా వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని, స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా సాటిలైట్ సిటీ సెంటర్ నందు 120 మంది లబ్ధిదారులను ఎంపిక చేసామని, అలాగే హుకుంపేట సెంటర్ నందు 130 మంది లబ్ధిదారులను ఎంపిక చేసామని వీరందరికీ 90 రోజులపాటు శిక్షణ అందించి,

అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ శిబిరం నందు ట్రైనింగ్ తీసుకునే వారందరూ నైపుణ్యాన్ని బాగా పెంపొందించు కోవాలని, నేటి తరానికి అనుగుణంగా మోడరన్ గా కుట్టే విధంగా శిక్షణ పొందాలని, కచ్చితంగా విధిగా హాజరై శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన గ్రామాల్లో కూడా ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, కుట్టు మిషన్ మాత్రమే కాకుండా ఇంటి వద్దనే ఉంటూ అనేక రకాల చేతివృత్తుల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పెంపొందించుకొనే విధంగా కార్యాచరణ జరుగుతుందని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారు మగవారి సంపాదన మీద మాత్రమే ఆధార పడకుండా వారికి చేదోడు వాదోడుగా ఉండేందుకు మహిళలు స్వయం ఉపాధి సంపాదించుకునే విధంగా ఈ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని, అలానే డ్వాక్రా సంఘాల ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు లోన్లు అందిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా మహిళా సంఘాలకు 10 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందిస్తుందని మహిళలు వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి చూపించే విధంగా ఆలోచన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శిలు ఐ.టి.డి.పి సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ జరుగు నారాయణరెడ్డిని పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వే కోడూరు ఏప్రిల్ 29 సూర్య న్యూస్: యల్లాయపల్లి సర్పంచ్ జరుగు నారాయణ రెడ్డి ని వారి స్వగృహం నందు పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ బూత్ లెవెల్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి పిచ్చిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి యువ నాయకులు గల్లా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కరువు జిల్లాను ఆదుకుంటున్న...

ఆర్డిటి సంస్థను కాపాడుకుందాం

అనంత గ్రామీణ ప్రజల ఆశాకిరణం ఆగిపోరాదు రండి మనమంతా బ్రతికించుకుందాం

తాడపత్రి తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి ఏప్రిల్ 29 సూర్య న్యూస్ అనంతపురం కరువు జిల్లాను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఆర్డిటి సంస్థను సంరక్షించాల్సిన తరణం వచ్చిందని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆరోగ్యం బాలేదు మన ఆర్డిటి ఉంది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చదువుకోవాలనుంది మన ఆర్డిటి ఉంది. ఇల్లు కట్టుకోవాలని ఉంది దానికి మన ఆర్డిటి ఉంది.చిన్న వ్యాపారం కోసం రుణం కావాలి మన ఆర్ డి టి ఇస్తుంది.కళల పట్ల అభిరుచి ఉందా పద నేర్చుకో ఆర్డిటి సహకరిస్తుంది..! 1969 లో చిన్న చినుకుగా మొదలైన ఈ మహా యజ్ఞం నేడు దాదాపు మూడు జిల్లాలలో విస్తరించి పేదల పాలిట సంక్షేమ ప్రధాయినిగా మారింది..!!ఇక దివ్యాంగుల విషయంలో మా ఆర్డిటి సంస్థ చూపిస్తున్న చొరవ అంతా ఇంతా కాదు వీలుంటే ఓసారి బుక్కరాయ సముద్రం సందర్శించండి మాటలు చాలవు చెప్పడానికి.ఇక మా అనంతపురం గ్రామీణ ప్రాంతాలలో చిన్న జబ్బు చేసిన ముందు గుర్తుకు వచ్చేది ఆర్డిటి హాస్పిటల్ తక్కువ ఖర్చు అంటే వంద రూపాయలు బిల్ అయితే పది రూపాయలు మాత్రమే కట్టాలి..!! మెరుగైన వైద్యం కోసం బత్తల పల్లి హాస్పిటల్ ఉంది.ఇక మంచి మార్కులు వచ్చి చదివే స్థోమత లేక పొతే పెద్ద పెద్ద కార్పరేట్ కాలేజ్ లలో చేర్చి సబ్బు నుండి కాలేజ్ హాస్టల్ ఫీ వరకు అంతా ఆర్డిటి సంస్థ భరిస్తుంది..!ఇలా ఒకటి కాదు రెండు కాదు అన్ని విషయాల్లో మాతో ఆర్ డి టి ఉంది మా సంతోషంలో, మా బాధల్లో, మా కష్ట సుఖాల్లో అన్నిటిలో ఆర్డిటి అనే గొప్ప సంస్థ ఉంది అనే భరోసాను కల్పించిందని ఇటువంటి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ అని జెసి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడపత్రి కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు యాడికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవ్ సూర్య వంశీ యువ క్రికెటర్లకు ఆదర్శం

ఏసీఏ అధ్యక్షులు ఎంపీ కేశినేని చిన్ని

ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 29 సూర్య న్యూస్14 ఏళ్ల వయస్సులో ఐపీఎల్ లో క్రికెట్ ఆడటమే కేవలం 35 బంతుల్లో సెంచరీ సాధించి అరుదైన రికార్డ్ క్రియేట్ చేసిన యువక్రికెటర్ వైభవ్ సూర్యవంశీని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా యంగ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ ప్రతిభను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశంసించారు.అతి చిన్న వయస్సులోనే దేశ వ్యాప్తంగా మాత్రమే కాక ప్రపంచ స్థాయిలో వైభవ్ సూర్య వంశీ గుర్తింపు సాధించటంతో చాలా ఆనందంగా వుందన్నారు. వైభవ్ సూర్యవంశీ చక్కటి ప్రతిభ కనబర్చారని కొనియాడారు. మంచి భవిష్యత్తు వుంటుందని, మరెన్నో రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు.ఎపి నుంచి ఇలాంటి ప్రతిభావంతులైన ఆటగాళ్లను వెలికి తీసేందుకు ఏసీఏ కృషి చేస్తుందని తెలిపారు.వైభవ్ సాధించిన సెంచరీ ఆయన క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలకి నిదర్శనమని కొనియాడారు. యువ క్రికెటర్లు సూర్య వంశీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

అసక్తి గలవారు దినసరి మార్కెట్ వేలం పాల్గొనండి: పంచాయతీ ఈవో

యాడికి ఏప్రిల్ 29 సూర్య న్యూస్ మండల కేంద్రంలోని పంచాయతీ ఆదాయ వనరులైన దినసరి మార్కెట్, బస్టాండ్ మరియు జంతువదశాల సుంకం వసూలు చేసుకోవడానికి ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొనవచ్చని పంచాయతీ ఈవో అశ్వర్థమ నాయుడు తెలియజేశారు. 30వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు యాడికి పంచాయతీ కార్యాలయం నందు ఈ వేలం నిర్వహిస్తామని తెలిపారు. వేలంలో పాల్గొనాల్సిన అభ్యర్థులు దినసరి మార్కెట్కు లక్ష రూపాయలు బస్టాండ్ కు లక్ష రూపాయలు జంతువు దశాలకు 50వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వేలంలో పాల్గొనే వారిలో హెచ్చు పాటదారుడు అదే రోజు మూడు శాతం స్టాంప్ డ్యూటీని కలుపుకొని అమౌంట్ చెల్లించాల్సి ఉంటుందని అట్ల చెల్లించని యెడల వేలం రద్దు పరుస్తామని తెలిపారు. వేలం దక్కించుకున్న వారు 1-04-2025 నుంచి 31-03-2026 సంవత్సరం కాలం పాటు సుంకము వసూలు చేసుకోవచ్చని తెలిపారు.

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అరుదైన గౌరవం

రాజమహేంద్రవరం/ నిడదవోలు ఏప్రిల్ 28సూర్య న్యూస్: వియత్నాంలో జరిగే బుద్ధ భగవానుని అవశేషాల ప్రదర్శన కార్యక్రమ బాధ్యతను కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు, మంత్రి కందుల దుర్గేష్ కి అప్పగిస్తూ పీఎంవో ఆదేశాలు జారీవియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వం బుద్దుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హో చి మిన్హ్ నగరంలో ప్రదర్శన కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో దేశంలోని బుద్ధుడి పవిత్ర అవశేషాలను(కపిల్వాస్తు అవశేషాలు) పటిష్ట భద్రత నడుమ భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్(ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్ క్రాఫ్ట్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్ లో పంపనున్న కేంద్రం బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను మే1 న న్యూఢిల్లీ నుండి ప్రదర్శనకు పంపేందుకు ఏర్పాట్లు మే 6 వరకు వియత్నాంలో జరగనున్న ప్రదర్శన.. అనంతరం రాష్ట్రానికి తిరిగి రానున్న మంత్రి కందుల దుర్గేష్ తెలియజేశారు.

డిప్యూటీ సీఎం పవన్ హడావిడితో దెబ్బతింటున్న...

కాకినాడ పోర్టు ఎగుమతి దిగుమతులు

ఉపాధి కోల్పోయి ఇబ్బంది పడుతున్న కార్మికులు

కాకినాడ బ్యూరో ఏప్రిల్ 29 సూర్య న్యూస్

కాకినాడ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే పోర్టు ఎగుమతి దిగుమతులు సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం సుందరయ్య భవన్ లో కె. సత్తిరాజు అధ్యక్షతన సిపిఎం నగర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోర్టులో బియ్యం ఎగుమతులపై చేసిన హడావుడి వల్ల పోర్ట్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. కాకినాడ పోర్ట్ ద్వారా జరగవలసిన ఎగుమతి దిగుమతులు విశాఖ, కృష్ణపట్నంలతో పాటు ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంద న్నారు. దీనివల్ల పెద్ద సంఖ్యలో కార్మికులు ఉపాధి దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాకినాడ పోర్ట్ లావాదేవీలు వేగంగా జరిగి కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. డిప్యూటీ పవన్ జిల్లా మంత్రిగా ఉండడం వల్ల పితాపురంతో పాటు జిల్లా అంతా అభివృద్ధి కి అవకాశాలు ఉంటాయని దానిలో భాగంగా జిల్లా కేంద్రమైన కాకినాడ కూడా అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. అయితే పవన్ కార్యాచరణ అందుకు తగిన విధంగా లేదన్నారు. ఇప్పటికైనా రాజకీయ ప్రయోజనాల చట్రంలో కూరుకు పోకుండా చిత్తశుద్ధిగా అభివృద్ధి దిశగా పవన్ స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సిపిఎం కోరుతుందన్నారు. ఈ సమావేశంలో దుంపల ప్రసాద్, వేణు, మలక వెంకట రమణ, నాగాబత్తుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

చౌడేపల్లి ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : మండలం లోని పుదిపట్ల లో వెలసిన వైష్ణవి దేవి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం సౌందర్యల హరి పారాయణం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామం నుండి కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పురోహితురాలు శ్రావణి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ను కలిసిన

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

మహబూబాబాద్ ఏప్రిల్ 29 సూర్య న్యూస్: బయ్యారం మండలానికి చెం దిన నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్, మండల యూత్ అధ్యక్షులు,మండ నాగరాజు కలిసి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ నీ రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డితో కలిసి ఘన స్వాగతం పలికారు.అనంతరం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర గుట్టలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఉదయ్ భాను చిబ్,జక్కిడి శివ చరణ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

చౌడేపల్లి బస్టాండ్ నందు...

సిపిఎం డాక్టర్ చంద్ర

చౌడేపల్లి ఏప్రిల్ 29 సూర్య న్యూస్: మండలంలో ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మే ఒకటో తేదీ గురువారం 10 గంటలకు అన్ని రాజకీయ ట్రేడ్ యూనియన్లు ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్లు ఏఐటిసి సిఐటి యూనియన్లు దళిత ట్రేడ్ యూనియన్లు కలిసి చౌడేపల్లి బస్టాండ్ నందు అంత ర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే జరపాలని ట్రేడియన్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమం అందరూ రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్ర మంలో కుల వివక్షత పోరాటకం సమితి%ఎజజూం% మండల అధ్యక్షులు వాసు సిపిఎం మండల అధ్యక్షుడు డాక్టర్ చంద్ర బహుజన సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమూర్తి బస్టాండ్ శేకర ఆల్ ఇండియా బ్యాంక్ అసోసియేషన్ అనుబంధ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తులు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బ్యాంక్ రెడ్డప్ప బస్టాండ్ కూలీలు కార్మికులు పాల్గొన్నారు.

దివ్యాంగ పింఛన్లు తనిఖీ కోసం...

సదరం క్యాంపులు

ప్రభుత్వ ఆసుపత్రి లో మౌలిక సదుపాయాలు కల్పన పై తగిన చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 28 సూర్య న్యూస్: ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ కు తగిన ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. విశిష్ట ప్రతిభావంతులు వైకల్యం ధృవీకరణ పత్రం జారీ కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు.మంగళవారం సాయంత్రం

స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గవర్నమెంట్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రిన్సిపల్, సూపరిండెంట్, ఇతర సమన్వయ శాఖల అధికారులతో జి జి హెచ్ , సదరం క్యాంపు అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పరిధిలో మౌలిక సదుపాయాలు, మానవ వనరులు కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్థోపెడిక్ విభాగం లో మెరుగైన వసతులు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. పిల్లల విభాగంలో వెంటిలేటర్ లు, కార్డియాలాజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యులు కోసం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ కు ప్రతిపాదనలు పంపాలన్నారు. అదే విధంగా ఇటీవల కాలంలో ఎక్కువ కుక్క కాటు కు చిన్నారులు వైద్య చికిత్స కోసం రావడం జరుగుతోందనీ డాక్టర్లు తెలిపారు. ఎక్కువ కుక్క కాటు లకి చెందిన నగరపాలక సంస్థ, పంచాయతీ పరిధిలో కేసులు నమోదు అవుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద స్టెరిలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీలు, సిఫార్సులు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, ఉన్నత స్థాయి అధికారులకు పంపాలన్నారు. జిల్లాలో ఐదు చోట్ల ప్రత్యేక సదరం క్యాంపు లను నిర్వహించేందుకు ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. త్వరలో నిడదవోలు సీ హెచ్ సి పరిధిలో కూడా సదరం క్యాంపు నిర్వహణ కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. సదరం రీవెరిఫికేషన్ నిమిత్తం జిల్లాలో 32500 మంది దివ్యంగా పింఛన్లు తనిఖీ, రీ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహిస్తుండగా, ఇప్పటివరకు గత మూడు నెలల్లో 10500 పించన్లు తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, పి ప్రశాంతి తెలిపారు. ఇంకా సుమారు 21 వేల సామాజిక భద్రత పింఛన్లు తనిఖీ చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో శారీరక వైకల్యం, మానసిక వైకల్యం, కంటి చూపు లేని వారు, వినికిడి లోపం ఉన్నవారు, మల్టిపుల్ డిస్ఆర్డర్, అంగవైకల్యం కలవారు జిల్లాలో 32500 మంది ఉన్నారన్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం, అనపర్తి, కడియం, కొవ్వూరు గోపాలపురం లో దివ్యాంగ పింఛన్ దారుల అంగవైకల్యం వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కిషోర వికాసంపై అవగాహన సదస్సు

చౌడేపల్లి ఏప్రిల్ 29 సూర్య న్యూస్ : మండలం లోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో జరిగిన సమావేశంలో కిశోర వికాసం అనేది 111నుంచి 18 ఏళ్ల లోపు బాలికల కోసం రూపొందించిన ఒక పథకం. ఈ పథకం ద్వారా బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రుతుక్రమ పరిశుభ్రత, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ఆత్మరక్షణ, వృత్తి విద్య, జీవనోపాధి అవకాశాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పిస్తారు. కిశోర వికాసం పథకం యొక్క లక్ష్యాలు:విద్య:చదువు మానేసిన బాలికలను గుర్తించి వారికి చదువు చెప్పడం.

ఆరోగ్యం:- ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోతే వైద్యులతో పరీక్ష చేయించడం, పోషకాహార లోపాలు సరిదిద్దడం.

సాధారణ అవగాహన:- బాలికలకు లింగ వివక్ష, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుంచి రక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, మానవ అక్రమ రవాణా, ఆత్మరక్షణ, నైపుణ్యం, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం.

ఉపాధి శిక్షణ:- బాలికలకు ఉపాధి శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని ఆర్థికంగా సాధికారిత చేయడం. కిశోర వికాసం పథకం యొక్క అమలు: జిల్లాలోని వివిధ శాఖలు కిశోర వికాసం పథకం అమలులో పాల్గొంటాయి, ఉదాహరణకు: మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, మరియు ఉపాధి శిక్షణ శాఖ. గ్రామ, వార్డు, అంగన్వాడీ కేంద్రాల్లో బాలికల గ్రూపులను ఏర్పాటు చేస్తారు, ఈ గ్రూపులు బాలికల సమస్యలపై చర్చిస్తాయి మరియు వారికి అవగాహన కల్పిస్తాయి.కిశోర వికాసం పథకం కింద శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు.కిశోర వికాసం పథకం ద్వారా బాలికలకు వారి సమగ్ర అభివృద్ధికి సహాయం లభిస్తుంది మరియు వారు సమాజంలో ఒక సమానమైన భాగస్వామ్యం కలిగి ఉంటారు.ఈ కార్యక్రమం లో అంగన్ వాడి సూపర్ వైజర్స్ రమాదేవి, సులోచన, మండల విద్యాశా ఖాధికారి కేశవరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి సూపరిడెంట్, మరియు అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.